# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 145, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) బుధవారం -06 - ఆగష్టు - 2025


## అమెరికా-భారత్ దోస్తీకి బ్రేక్? దెబ్బతిన్న మోదీ-ట్రంప్ స్నేహబంధం!



- ఒకప్పుడు మంచి మిత్రులుగా ఉన్న భారత్-అమెరికా మధ్య ముదిరిన విభేదాలు
- భారత దిగుమతులపై 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ ప్రభుత్వం

2లో

## కొందరికి డబ్బున్నా పేదలను ఆదుకునేందుకు మనసు రాదు: సీఎం చంద్రబాబు



- ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిర్మూలనకు పీ-4 కార్యక్రమం
- ఈ నెల 19 నుంచి అమలు చేయనున్నట్లు సీఎం వెల్లడి
- పేద కుటుంబాలకు చేయూతనివ్వనున్న 'మార్గదర్శులు'
- తాను 250 కుటుంబాలను దత్తత తీసుకున్నానన్న చంద్రబాబు
- కార్యక్రమంలో బిల్ గేట్స్, వేదాంత వంటి సంస్థల భాగస్వామ్యం

2లో

## చంద్రబాబుపై గౌరవంతో సింగపూర్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది: ఏపీ మంత్రి నారాయణ



- సింగపూర్ సంస్థల కన్సార్షియం ఒప్పందాలను గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందన్న మంత్రి నారాయణ
- సింగపూర్ సంస్థలను సీఐడీ అధికారులతో వేధించిందన్న మంత్రి

2

# తప్పుడు సాక్ష్యాలతో కేసులు.. బాబు పాలనంతా అన్యాయమే

- ❖ ఏపీలో చంద్రబాబు పాలనలో కలియుగ రాజకీయాలు చూస్తున్నాం..
- ❖ న్యాయం, ధర్మం ఎక్కడా కనిపించడం లేదన్నారు వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి
- ❖ జగన్ 2.0లో మీ అందరికీ ప్రాధాన్యత ఉంటుంది
- ❖ అమరావతిలో అవినీతికి అంతులేకుండా పోతోంది
- ❖ ఉచిత ఇసుక ఎవరికి చేరుతోంది?



వివరాలు 2లో..

తాడేపల్లి: ఏపీలో చంద్రబాబు పాలనలో కలియుగ రాజకీయాలు చూస్తున్నాం.. న్యాయం, ధర్మం ఎక్కడా కనిపించడం లేదన్నారు వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి. తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలతో కేసులను నడిపిస్తున్నారని ఆరోపించారు. అక్రమ, తప్పుడు కేసుల్లో బాధితుల తరఫున న్యాయవాదులు నిలబడాలన్నారు. న్యాయవాదుల సేవలను పార్టీ ఎప్పుడూ మరిచిపోదు అంటూ హామీ ఇచ్చారు. పార్టీకోసం కష్టపడే వారికి తప్పకుండా వారికి ప్రాధాన్యత ఉంటుందని భరోసా ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ప్రతినిధుల భేటీ జరిగింది. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి పొన్నవోలు సుధాకర్ రెడ్డి, లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల లీగల్ సెల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్..'రాష్ట్రంలో ఇవాళ ప్రత్యేకమైన పరిస్థితులు ఉన్నాయి. న్యాయవాదులుగా మీరు కీలక పాత్ర పోషిస్తున్నారు. పార్టీకి అన్నిరకాలుగా తోడుగా, పెద్దన్నగా మీరు ఉంటున్నారు. అడకపోతే అమ్మైనా అన్నం పెట్టదు. కోరకపోతే దేవుడైనా వరం ఇవ్వడు. పిటిషన్ వేయకపోతే, మీరు వాదనలు వినిపించకపోతే న్యాయం కూడా దక్కదు. న్యాయవాదులుగా మీరు పోషిస్తున్న పాత్ర అభినందనీయం. చంద్రబాబు పాలనలో కలియుగ రాజకీయాలు చూస్తున్నాం. న్యాయం, ధర్మం ఎక్కడా కనిపించడం లేదు. తమకు వ్యతిరేకులని తెలిస్తే చాలు జైళ్లలో వేస్తున్నారు.

## నేడు విజయవాడలో దేశంలోనే అతిపెద్ద గ్రీన్ స్కిల్లింగ్ డ్రైవ్... ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేశ్



2లో

- పునరుత్పాదక ఇంధన నైపుణ్య కేంద్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ ముందడుగు
- సౌర, పవన విద్యుత్ రంగాల్లో వేలాది మంది యువతకు నైపుణ్య శిక్షణ
- కార్యక్రమానికి హాజరుకానున్న 250కి పైగా పరిశ్రమల ప్రతినిధులు
- ఏపీఎస్ఎస్‌డీసీ, స్వనీతి ఇనీషియేటివ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈవెంట్

## ఆర్టికల్ 370 రద్దుకు ఆరేళ్లు.. దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్



2

- ★ ఈ నిర్ణయంతో జాతీయ సమగ్రత బలపడిందని వెల్లడి
- ★ కశ్మీర్‌లో ఐక్యత, సమానత్వం పెరిగాయన్న పవన్
- ★ 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370ని రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం
- ★ అభివృద్ధి దిశగా జమ్మూకశ్మీర్, లడఖ్ పయనం

## ఆ పథకాన్ని ముట్టుకుంటే ముఖ్యమంత్రి మసే: కేటీఆర్

- హైదరాబాద్‌లో ఉచిత తాగునీటి పథకానికి పాతరేయాలని చూడటం సీఎం మూర?త్వానికి పరాకాష్ఠ అన్న కేటీఆర్
- మహానగరంలోని కోటి 20 లక్షల మంది ప్రజలు చరిత్రలో కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్‌ను క్షమించరని వ్యాఖ్య
- ఇప్పటికే హైడ్రా వంటి దిక్కుమాలిన నిర్ణయాలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారని మండిపాటు




2

హైదరాబాద్: రైతులకు సాగునీరు ఇవ్వలేని ఈ పనికి మాలిన సర్కారు.. ఇప్పుడు హైదరాబాద్‌లో ఉచిత తాగునీటి పథకానికి కూడా పాతరేయాలని చూడటం ముఖ్యమంత్రి మూర్ఖత్వానికి పరాకాష్ఠ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు.

## అసలైన భారతీయుడెవరో న్యాయమూర్తులు నిర్ణయించరు

రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో స్పందన



2లో

- ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్ష నాయకుడి విధి అని స్పష్టీకరణ
- తన సోదరుడికి సైన్యం పట్ల అత్యంత గౌరవం ఉందని వెల్లడి
- పార్లమెంటు వద్ద మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేసిన ప్రియాంక

## జీవితంలో నేను రెండుసార్లు కంటతడి పెట్టుకున్నా

తాను అమ్మను చూడలేదన్న వెంకయ్యనాయుడు



2లో

- ఉప రాష్ట్రపతి అయినప్పటి నుంచి బీజేపీ కార్యాలయానికి వెళ్లలేదని వెల్లడి
- భాష విషయంలో నాయకులు హుందాగా వ్యవహరించాలని హితవు




2లో

## కాటన్ మాదిరి కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారు

- సర్ ఆర్థర్ కాటన్ తో కేసీఆర్ ను పోల్చిన హరీశ్ రావు
- తెలంగాణకు కాళేశ్వరం గుండెకాయ వంటిదని వ్యాఖ్య
- రాష్ట్ర భవిష్యత్తు కోసం కాళేశ్వరం, మల్లన్నసాగర్ వంటి ప్రాజెక్టులను కేసీఆర్ నిర్మించారని కితాబు

## 'దృఢ సంకల్పం, దూరదృష్టి గల నాయకత్వం' ప్రధాని మోదీకి ఎంపీల అభినందన

- ఆపరేషన్ సిందూర్, మహాదేవ్‌లో సైనికుల శౌర్యానికి ఎన్డీఏ సభ్యులు అభినందనలు తెలిపింది
- 'భూమి పై ఎక్కడ ఉన్నా ఉగ్రవాదుల్ని వెతికి, శిక్షిస్తాం'అంటూ ఏప్రిల్ 24న ప్రధాని మోదీ హెచ్చరించారు



2



2

## రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి స్పందన

ఢిల్లీ: తన సోదరుడు రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. మంత్రి పదవులు విషయంలో హైకమాండ్, సీఎం నిర్ణయాలు తీసుకుంటారన్నారు.

# ఇది పూర్తి స్వతంత్ర కమిషన్.. అందరి అభిప్రాయాలు తీసుకొని నివేదిక ఇచ్చింది

- ★ 'కాళేశ్వరం'పై చర్చించాకే చర్యలు.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- ★ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కేబినెట్ ఆమోదించింది
- ★ ఊరు, పేరు, అంచనాలు మార్చి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది
- ★ కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించాకే ముందుకెళ్తాం
- ★ అసెంబ్లీలో అందరూ స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు చెప్పొచ్చు
- ★ ఇందులో ఎలాంటి రాజకీయ కక్ష సాధింపు చర్యలుండవు
- ★ మంత్రివర్గ సమావేశం తరువాత మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి



2లో

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో ఎలాంటి రాజకీయ జోక్యం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ నివేదికను అసెంబ్లీలోపెట్టి చర్చించి, అందరి అభిప్రాయాలు తీసుకున్న తరువాత ఎలాంటి చర్యలు తీసుకోవాలో నిర్ణయిస్తామని చెప్పారు. ఇది స్వతంత్ర కమిషన్ ఇచ్చిన నివేదిక అని, సిఫార్సుల ఆధారంగా చర్యలు ఉంటాయి తప్ప.. ఎలాంటి కక్షపూరిత చర్యలకు తావులేదని రేవంత్‌రెడ్డి తెలిపారు. కమిషన్ ఇచ్చిన నివేదికపై నీటిపారుదల, న్యాయ, సాధారణ పరిపాలన శాఖలకు చెందిన ముగ్గురు కార్యదర్శులతో కమిటీ వేసి, సంక్షిప్త నివేదిక రూపొందించినట్లు చెప్పారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో కమిషన్ నివేదికపై కూలంకషంగా చర్చించి ఆమోదం తెలిపింది. అనంతరం రేవంత్‌రెడ్డి.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలతో కలిసి మీడియాతో మాట్లాడారు.

నాడు హామీ ఇచ్చాం...

రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలిపోవడంపై అధికారంలోకి వచ్చిన వెంటనే విచారణ చేపడతామని ఎన్నికలప్పుడు ప్రజలకు హామీ ఇచ్చా మని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. దాని ప్రకారమే న్యాయరంగంలో విశేష అనుభవం ఉన్న ఉమ్మడి ఏపీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి, తొలి లోక్‌పాల్‌గా వ్యవహరించిన జస్టిస్ పినాకి చంద్రఘోష్ ఆధ్వర్యంలో కమిషన్‌ను నియమించామని గుర్తుచేశారు. ఈ కమిషన్ 16 నెలలపాటు అందరి అభిప్రాయాలు తీసుకుని 665 పేజీల నివేదికను రూపొందించిందని, దీన్ని మంత్రివర్గం ఆమోదించిందని రేవంత్‌రెడ్డి చెప్పారు. 'ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతికి పాల్పడి అక్రమాలకు పునాదులు వేసి నిర్మించిన కాళేశ్వరం కూలిపోయింది. ఈ విషయాన్ని కమిషన్ స్పష్టంగా తన నివేదికలో పొందుపర్చింది. రాజకీయ నేతలు, ఇంజనీర్లు, ఐఏఎస్‌లు, నిపుణులు, ప్రజా సంఘాలు, ప్రజలు, పాత్రికేయుల నుంచి సమాచారం సేకరించడమేకాక,

# అమెరికా-భారత్ దోస్తీకి బ్రేక్? దెబ్బతిన్న మోదీ-ట్రంప్ స్నేహబంధం!

ఢిల్లీ: ఒకప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఉన్న బలమైన స్నేహబంధంతో కళకళలాడిన భారత్-అమెరికా సంబంధాలు ఇప్పుడు తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నాయి. ఇరు దేశాల మధ్య విధానపరమైన విభేదాలు పెరగడం, అమెరికా ఏకపక్షంగా సుంకాలు విధించడంతో పరిస్థితి సంక్షోభంలో పడింది. ఈ ఏడాది ఆరంభంలో ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాక వైట్‌హౌస్‌ను సందర్శించిన తొలి ప్రపంచ నేతల్లో మోదీ ఒకరు. ఆ సమయంలో ఇరువురు నేతలు ఒకరినొకరు "మంచి మిత్రులు"గా అభివర్ణించుకున్నారు. రక్షణ, ఇంధనం, ప్రాంతీయ భద్రత వంటి అంశాల్లో కలిసి పనిచేస్తామని ప్రకటించారు. కానీ, కొన్ని నెలల్లోనే పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గత నెలలో భారత వస్తువులపై 25 శాతం భారీ సుంకాలను విధిస్తున్నట్లు ట్రంప్ అకస్మాత్తుగా ప్రకటించి సంచలనం సృష్టించారు. పశ్చిమ దేశాల ఆంక్షలను లెక్కచేయకుండా భారత్.. రష్యా నుంచి చమురు, సైనిక సామగ్రిని కొనుగోలు చేయడమే ఇందుకు కారణమని అమెరికా పేర్కొంది. మాస్కోతో సంబంధాలు తగ్గించుకోకపోతే మరింత కఠిన చర్యలు తప్పవని ట్రంప్ హెచ్చరించారు. అంతటితో ఆగకుండా, "భారత ఆర్థిక వ్యవస్థ చచ్చిపోయింది (డెడ్)" అంటూ ట్రంప్ సోషల్ మీడియాలో బహిరంగంగా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాడి, వ్యవసాయ ఉత్పత్తుల విషయంలో వాణిజ్య చర్చలు నిలిచిపోవడాన్ని ఆయన ప్రస్తావించారు. అదే సమయంలో, పాకిస్థాన్‌లో భారీ చమురు నిల్వల వెలికితీతకు అమెరికా కంపెనీలు సహకరిస్తాయంటూ ఆ దేశంతో ఓ ఒప్పందాన్ని ప్రతిపాదించడం న్యూఢిల్లీని మరింత కలవరానికి గురిచేసింది. అయితే, అమెరికా ఒత్తిళ్లకు భారత్ తలొగ్గడం లేదు. రష్యా నుంచి ఇంధన దిగుమతులపై ప్రత్యక్ష అమెరికా ఆంక్షలు లేనందున, వాటిని కొనసాగిస్తామని మోదీ ప్రభుత్వం స్పష్టం చేసింది. అదే సమయంలో, అమెరికాను సంతృప్తి పరిచేందుకు ఆ దేశం నుంచి అధిక ధరకు ముడి చమురు కొనుగోళ్లను పెంచుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో అమెరికా నుంచి భారత్ చమురు దిగుమతులు 150 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని సమాచారం.

## అసలైన భారతీయుడెవరో న్యాయమూర్తులు నిర్ణయించరు

ఢిల్లీ: ఎవరు నిజమైన భారతీయుడో, ఎవరు కాదో న్యాయమూర్తులు నిర్ణయించరని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా స్పష్టం చేశారు. తన సోదరుడు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఇటీవల చేసిన కొన్ని వ్యాఖ్యల నేపథ్యంలో ఆమె మంగళవారం ఈ విధంగా స్పందించారు. పార్లమెంటు వద్ద మీడియాతో మాట్లాడుతూ, న్యాయవ్యవస్థపై తమకు పూర్తి గౌరవం ఉందని, అయితే పౌరుల దేశభక్తిని నిర్ధారించడం వారి పని కాదని ఆమె అన్నారు. భారత సాయుధ బలగాల గురించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల పట్ల సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చిన కొద్దిసేపటికే ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ, "ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్ష నాయకుడి ప్రాథమిక బాధ్యత. మా సోదరుడు రాహుల్ గాంధీ సైన్యానికి వ్యతిరేకంగా ఎన్నడూ మాట్లాడరు. ఆయనకు మన సైన్యం పట్ల అపారమైన గౌరవం, అభిమానం ఉన్నాయి" అని వివరించారు. ప్రతిపక్ష నాయకుల దేశభక్తిని, పౌరసత్వాన్ని ప్రశ్నించే ప్రయత్నాలను ప్రియాంక గాంధీ తీవ్రంగా ఖండించారు. గతంలో 2019లో రాహుల్ గాంధీ పౌరసత్వంపై ప్రశ్నలు తలెత్తినప్పుడు కూడా ఆమె ఇదే విధంగా గట్టిగా బదులిచ్చారు. "రాహుల్ గాంధీ భారతీయుడని దేశం మొత్తానికీ తెలుసు. ఆయన ఇక్కడే పుట్టారు, అందరి కళ్ల ముందే పెరిగారు. ఈ విషయం అందరికీ తెలిసినప్పుడు, ఇటువంటి అర్థం లేని ఆరోపణలు ఎందుకు?" అని ఆమె గతంలో వ్యాఖ్యానించారు.

## జీవితంలో నేను రెండుసార్లు కంటతడి పెట్టుకున్నా

ఢిల్లీ: తన జీవితంలో తాను కేవలం రెండుసార్లు కంటతడి పెట్టుకున్నానని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. అమ్మ గుర్తుకు వచ్చినప్పుడు కంటతడి పెట్టుకున్నానని చెప్పారు. తాను తన అమ్మను చూడలేదని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. రెండోది, తనను బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి పిలిచి ఉప రాష్ట్రపతిని చేసినప్పుడు కంటతడి పెట్టుకున్నానని చెప్పారు. తనకు రాజకీయాల నుంచి వైదొలగడం ఇష్టం లేదని ఆయన తెలిపారు. ఉప రాష్ట్రపతి అయినప్పటి నుంచి తాను ఇప్పటి వరకు బీజేపీ కార్యాలయానికి వెళ్లలేదని వెంకయ్యనాయుడు తెలిపారు. ఉప రాష్ట్రపతిగా రిటైర్ అయిన తర్వాత యువత కోసం రాజకీయాల గురించి మాట్లాడుతున్నానని చెప్పారు. సీనియర్ సంపాదకులు ఇనగంటి వెంకట్రావు రాసిన 'విలీనం-విభజన-మన ముఖ్యమంత్రులు' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి వెంకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పుస్తకాన్ని నేటి యువత తప్పనిసరిగా చదవాలని ఆయన సూచించారు. ఈ పుస్తకం చదివితే నాయకుల పాలన, వారి గురించి అన్ని వివరాలు తెలుస్తాయని చెప్పారు. వ్యూస్ కోసం మనం న్యూస్ రాయకూడదని అన్నారు. మన అభిప్రాయాలను పంచుకోవడానికి కాలమ్స్ ఉన్నాయని చెప్పారు. భాష విషయంలో నాయకులు చాలా హుందాగా వ్యవహరించాలని హితవు పలికారు. పాత్రికేయంలో కూడా భాష చాలా ముఖ్యమని చెప్పారు.

## కాటన్ మాదిరి కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారు

హైదరాబాద్: బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు రాజమండ్రి వద్ద గోదావరి నదిపై ధవళేశ్వరం బ్యారేజీని కట్టి ఉభయ గోదావరి జిల్లాల ప్రజల గుండెల్లో నిలిచిపోయిన సర్ ఆర్థర్ కాటన్ తో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను పోల్చారు. కాటన్ మాదిరిగానే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన కేసీఆర్ కూడా తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన అన్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బ్రిటీష్ పాలనా కాలంలో ధవళేశ్వరం బ్యారేజీని ఆర్థర్ కాటన్ నిర్మించారని... రైతులకు మేలు జరగాలనే ఆకాంక్షతో ఉభయ గోదావరి జిల్లాలనకు సాగునీరు అందించారని హరీశ్ కొనియాడారు. ఆ రోజుల్లోనే కాటన్ మీద బ్రిటీష్ ప్రభుత్వం హెమింగ్టన్ కమిషన్ వేసిందని... ఆ కమిషన్ కాటన్ ను 900 ప్రశ్నలు అడిగి ఎంతో కాలం వేధించిందని తెలిపారు. అయినా, చివరకు ఏం జరిగింది? ఇప్పటికీ గోదావరి జిల్లాల ప్రజల గుండెల్లో కాటన్ నిలిచిపోయారని అన్నారు. అదే విధంగా చరిత్ర పుటల్లో తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ నిలిచిపోతారని చెప్పారు. తెలంగాణకు కాళేశ్వరం గుండెకాయ వంటిదని హరీశ్ అన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ కు కూడా తెలుసని వ్యాఖ్యానించారు. మల్లన్నసాగర్ నుంచి మూసీలోకి నీళ్లు పోయడానికి రూ. 6 వేల కోట్లకు టెండర్లను ఫైనల్ చేశారని... మల్లన్నసాగర్ కాళేశ్వరంలో భాగమేనని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్ కోసం కాళేశ్వరం, మల్లన్నసాగర్ లాంటి ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారని చెప్పారు.

# ఆ పథకాన్ని ముట్టుకుంటే ముఖ్యమంత్రి మసే: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి మూర్ఖత్వానికి పరాకాష్ఠ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్ వాసులకు కేసీఆర్ అందించిన ఉచిత మంచినీటి పథకాన్ని ముట్టుకుంటే ముఖ్యమంత్రి మసే అని హెచ్చరించారు. మహానగరంలోని కోటి 20 లక్షల మంది ప్రజలు చరిత్రలో కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్‌ను క్షమించరన్నారు. ఇప్పటికే హైడ్రా వంటి దిక్కుమాలిన నిర్ణయాలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. "హైదరాబాద్ వాసులకు కేసీఆర్ అందించిన ఉచిత మంచినీటి పథకాన్ని ముట్టుకుంటే ముఖ్యమంత్రి మసే..!. 20 నెలలు కావస్తున్నా.. ఇచ్చిన 420 హామీలు అమలు చేయలేక ఇప్పటికే చేతులెత్తేసిన రేవంత్ రెడ్డి మహాపాపాన్ని మూటగట్టుకున్నారు. బీఆర్ఎస్ అమలు చేసిన పథకాలకు కూడా ఉరివేస్తే.. మహానగరంలోని కోటి 20 లక్షల మంది ప్రజలు చరిత్రలో కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్‌ను క్షమించరు. రైతులకు సాగునీరు ఇవ్వలేని ఈ దద్దమ్మ సర్కారు, ఇప్పుడు హైదరాబాద్ లో ఉచిత తాగునీటి పథకానికి కూడా పాతరేయాలని చూడటం ముఖ్యమంత్రి మూర?త్వానికి పరాకాష్ఠ. ఇప్పటికే హైడ్రా వంటి దిక్కుమాలిన నిర్ణయాలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసి తీరని నష్టాన్ని కలిగించారు. బీఆర్ఎస్ ప్రగతి ప్రస్థానంలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేని రాజధాని వాసులకు మళ్లీ కరెంట్ కష్టాలను పరిచయం చేసిన పాపం రేవంత్‌దే. ఓవైపు అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ, ఇంకోవైపు వర్షాలకు దెబ్బతిన్న రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతుంటే.. ఫ్రీ వాటర్ స్కీమ్‌కు కూడా గండికొట్టాలని చూస్తున్న రేవంత్‌కు కర్రు కాల్చి పెట్టేందుకు హైదరాబాద్ ప్రజలు సిద్ధంగా ఉన్నారు" అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## 'దృఢ సంకల్పం, దూరదృష్టి గల నాయకత్వం' ప్రధాని మోదీకి ఎంపీల అభినందన

న్యూఢిల్లీ: ఉగ్రదాడికి తగిన ప్రతీకారం తీర్చుకునే విషయంలో భారత నెగ్గిందని, ఉగ్రవాదం ఓడిందని.. దృఢ సంకల్పం, దూరదృష్టి గల నాయకత్వం ఇందుకు సారథ్యం వహించిందని ఎన్డీఏ తీర్మానించింది. ఆపరేషన్ సిందూర్, మహాదేవ్‌లో సైనికుల శౌర్యానికి ఎన్డీఏ సభ్యులు అభినందనలు తెలిపారు. అలాగే పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఎన్డీఏ ఎంపీలు సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) నిర్వహించిన సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీకి ఘన స్వాగతం లభించింది. ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ మహాదేవ్‌లు విజయవంతమైన నేపథ్యంలో సభ్యులు ప్రధాని మోదీని హర్షధ్వానాలతో ఆహ్వానించారు. 'హర్ హర్ మహాదేవ్'అంటూ నినాదాలు కూడా చేశారు. న్యూఢిల్లీలోని పార్లమెంట్ లైబ్రరీ భవనంలో జరిగిన ఎన్‌డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎంపీలు మోదీని ఘనంగా సత్కరించారు. ఆపరేషన్ సిందూర్‌పై ఎన్డీఏ పార్లమెంటరీ సమావేశం ప్రత్యేక తీర్మానం చేసింది. అనంతరం లైబ్రరీ బిల్డింగ్ నుంచి పార్లమెంట్ కి ఎన్డీఏ ఎంపీలు మార్చ్ నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయినందుకు ప్రధాని మోదీని ఎన్డీయే ఎంపీలు సన్మానించారు. పీఎం మోదీ నేతృత్వాన్ని ఎన్డీఏ సభ్యులు ప్రశంసించారు. కాగా ఏప్రిల్ 22న పాకిస్తాన్ టీఆర్ఎఫ్ ఉగ్రవాదులు పహల్గామ్‌లో దారుణ దాడికి పాల్పడి,26 మందిని దారుణంగా హత్య చేశారు. ఈ నేపథ్యంలో 'భూమి పై ఎక్కడ ఉన్నా ఉగ్రవాదుల్ని వెతికి, శిక్షిస్తాం' అంటూ ఏప్రిల్ 24న ప్రధాని మోదీ హెచ్చరించారు.ఆ హెచ్చరిక మే 6-7 మధ్య రాత్రి 'ఆపరేషన్ సిందూర్' గా కార్యరూపం దాల్చింది. పాక్, పీఓకేలో ఉగ్ర శిబిరాలపై కచ్చితమైన దాడులు జరిగాయి. ఉగ్రదాడికి తగిన ప్రతీకారం జరిగింది. భారత నెగ్గింది. ఉగ్రవాదం ఓడింది అని ఎన్డీఏ తీర్మానం చేసింది.

# తప్పుడు సాక్ష్యాలతో కేసులు.. బాబు పాలనంతా అన్యాయమే

మొదటి పేజి తరువాయి

న్యాయం, ధర్మం ఎక్కడా కనిపించడం లేదు. తమకు వ్యతిరేకులని తెలిస్తే చాలు జైళ్లలో వేస్తున్నారు. నీచమైన సంస్కృతిని మనం చూస్తున్నాం.

బెదిరింపులతో తప్పుడు కేసులు..

ఒక మనిషిని జైల్లో పెట్టడం అంటే వారి పరువు, ప్రతిష్టలతో ఆడుకోవడం. తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు. తప్పుడు వాంగ్మూలాలు, తప్పుడు సాక్ష్యాలతో నడిపిస్తున్నారు. ప్రలోభాలు పెట్టి, బెదిరించి తప్పుడు వాంగ్మూలాలు తీసుకుంటున్నారు. ఆధారాలు, సాక్ష్యాలు లేకుండా కేవలం తప్పుడు వాంగ్మూలాలు తీసుకుని కుట్రలు చేస్తున్నారు. రాష్ట్రంలో మొదటిసారి ఇలాంటి పరిస్థితులు చూస్తున్నాం. బాధితుల తరపున న్యాయవాదులు నిలబడాలి. ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయవాదులుగా మీ బాధ్యతలు మరింత పెరిగాయి. ఈ సేవలను పార్టీ ఎప్పుడూ మరిచిపోదు. మన ప్రభుత్వం హయాంలో మనం అనేక రకాలుగా న్యాయవాదులకు తోడుగా నిలిచాం. లా నేస్తం పేరిట న్యాయవాదులకు అండగా ఉన్నాం.

అట్టడుగు వర్గాలకు తోడుగా నిలిచాం.

జీపీలు, ఏజీపీల్లో అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్లు ఇచ్చాం. న్యాయవాదుల సంక్షేమ నిధికోసం రూ.100 కోట్లు కేటాయించాం. ఇన్సూరెన్స్ కోసం 1/3 వాటాగా మన ప్రభుత్వమే ఇచ్చింది. ఇన్ని రకాలుగా మనం న్యాయవాదులకు మేలు చేశాం. ఇప్పుడు ఈ ప్రభుత్వం సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ మాదిరిగా న్యాయవాదులను కూడా మోసం చేస్తున్నారు. ఈ ప్రభుత్వానివి అన్నీ అబద్ధాలు, మోసాలే. అన్ని రంగాల్లో తిరోగమనమే. లా అండ్ ఆర్డర్ పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. పురోగతి, అభివృద్ధి అన్నవి కనిపించడం



లేదు. అవినీతి విచ్చలవిడిగా ఉంది.

పని చేసిన వారికి తప్పకుండా గుర్తింపు..

జగన్ 2.0లో మీ అందరికీ ప్రాధాన్యత ఉంటుంది. పార్టీకోసం కష్టపడే వారికి తప్పకుండా వారికి ప్రాధాన్యత ఉంటుంది. పార్టీకి పనిచేసే వారికి డేటాబేస్ పెడుతున్నాం. దీని ఆధారంగానే వీరికి గుర్తింపు ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీకోసం ఎవరు పనిచేస్తారో, వారికి ప్రాధాన్యత ఉంటుంది. మరి కొద్ది రోజుల్లో యాప్ కూడా విడుదల చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ అన్యాయం జరిగినా.. ఆ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చు. తన దగ్గరున్న ఆధారాలను, సాక్ష్యాలను యాప్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. ఆటోమేటిక్‌గా ఇవన్నీ డిజిటల్ లైబ్రరీలోకి వస్తాయి. అన్యాయాలు, అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చట్టం ప్రకారం చర్యలు ఉంటాయి. చట్టం తన పని తాను చేసుకుపోతుంది. తప్పు చేయకపోయినా దెబ్బలు తింటున్న వ్యక్తికి ఎంత బాధ ఉంటుందో, అన్యాయంగా బాధ పెట్టించిన వ్యక్తికి కూడా అర్థం కావాలి.

లిక్కర్‌లో భారీగా అవినీతి..

లిక్కర్‌లో అవినీతి విపరీతంగా ఉంది. ఎంఆర్‌పీ రేట్లకు మించి అమ్ముతున్నారు. ప్రతీ గ్రామంలోనూ వీధికి ఒక బెల్టుషాపు ఉంది. బెల్టుషాపులకూ వేలం వేస్తున్నారు. ఇల్లీగల్ పర్మిట్ రూములు నడుపుతున్నారు. అక్కడ కూడా ఎమ్మార్పీ రేట్లు కన్నా అధికంగా అమ్ముతున్నారు. ఉచిత ఇసుక పేరిట దోపిడీ చేస్తున్నారు. ఉచిత ఇసుక ఎవరికి చేరుతోంది?. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం రావడం లేదు. కొంతమంది పోలీసులు దగ్గరుండి పేకాట క్లబ్బులు నడిపిస్తున్నారు.

అమరావతిలో కమీషన్ దందా..

అమరావతిలో అవినీతికి అంతులేకుండా పోతోంది. చదరపు అడుగుకు రూ.4వేలు పెడితే ఫైవ్ స్టార్ సదుపాయాలు వస్తాయి. అమరావతిలో చదరపు అడుగుకు రూ.10వేలు ఖర్చు చేస్తున్నారు. మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరిట దోపిడీ చేస్తున్నారు. 10 శాతం ఇచ్చి 8 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారు. మనం రూ. 2.49లకు పీపీఏ చేసుకుంటే, దానిపై విపరీతంగా దుష్ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు రూ.4.60 పైసలకు పీపీఏ చేసుకుంటున్నారు. అవినీతికి అంతులేకుండా పోయింది. నియోజకవర్గంలో మట్టి, గ్రావెల్, మైనింగ్, పరిశ్రమలు నడపాలన్నా.. కమీషన్లు ఇవ్వాల్సిందే. పోలీసులు దగ్గరుండి వీటికి సహకరిస్తున్నారు. కళ్ల ముందే కరప్షన్ కనిపిస్తోంది అని ఆరోపించారు.

# ఇది పూర్తి స్వతంత్ర కమిషన్.. అందరి అభిప్రాయాలు తీసుకొని నివేదిక ఇచ్చింది

మొదటి పేజి తరువాయి

ప్రజలు, పాత్రికేయుల నుంచి సమాచారం సేకరించడమేకాక, వారి వాదనలను పరిగణనలోకి తీసుకుంది. మంత్రివర్గం ఆమోదించిన నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టి, అన్ని రాజకీయ పక్షాల అభిప్రాయాలను, ప్రతిపక్ష నాయకుడు, అప్పటి నీటిపారుదల మంత్రి, ఇతర మంత్రుల అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయడానికి అవకాశం కల్పిస్తాం. దీనిపై సభ్యులకు పూర్తి అవగాహన కల్పిస్తాం. తొందరలోనే సభ ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలను విన్నాకే ప్రభుత్వం ముందుకెళ్తుంది' అని సీఎం చెప్పారు.

నోటీసులు ఇచ్చి.. వాదనలు విన్న కమిషన్

'కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలక భూమిక పోషించిన అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్లు, నిర్మాణ సంస్థలకు నోటీసులు ఇచ్చి వారికి తమ వాదనలు వినిపించడానికి కమిషన్ పూర్తి అవకాశం కల్పించింది. దివంగత సీఎం రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రాణహిత%-%చేవేళ్లకు గోదావరి నీళ్లు తీసుకుని రావడానికి ప్రాజెక్టు డిజైన్ చేస్తే.. తెలంగాణ రాష్ట్రం వచ్చిన ఏడాదిన్నర తరువాత అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు రీడిజైన్



పేరిట ప్రాణహిత%-%చేవేళ్ల ప్రాజెక్టు స్థలం తుమ్మిడిహెట్టి నుంచి మార్చి, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను నిర్మించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిన మూడేళ్లల్లోనే మేడిగడ్డ కుంగడం, అన్నారం, సుందిళ్ల పగలడం జరిగింది. ప్రణాళిక, నిర్మాణ, నిర్వహణ లోపాలు ఉన్నాయని నిపుణులు నివేదించారు. ప్రాజెక్టులు ప్రమాదంలో పడ్డాయని సాంకేతిక నిపుణులు, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో సహా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు గుర్తించి వాటి మీద విచారణ చేశాయి. ఆ విచారణలో ప్రణాళిక, నిర్మాణ, నిర్వహణలో లోపాలు ఉన్నాయిని తేల్చాయి. దీని మీద పూర్తిస్థాయి విచారణ జరగాలని ఆనాటి ముఖ్యమంత్రికి నివేదిక ఇచ్చాయి. మా పార్టీ నాయకుడు రాహుల్ గాంధీతోపాటు టీపీసీసీ అధ్యక్షుడిగా నేను, మా కాంగ్రెస్ నాయకులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, ఉత్తమకుమార్ రెడ్డి ఈ ప్రాజెక్టులను సందర్శించాం. లోపభూయిష్టమైన నిర్ణయాలు, అవినీతి, అశ్రిత పక్షపాతం నిర్లక్ష్య వైఖరి ఎన్నో లోపాలతో కూడుకున్న నిర్ణయాల వల్ల రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా కూలిపోయింది' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

అనుకూలమైతే ఒకలా.. లేదంటే మరోలా..

నివేదికలు తమకు అనుకూలంగా ఉంటే ఒకలా.. లేదంటే మరోలా మాట్లాడడం బీఆర్ఎస్ నాయకులకు అలవాటేనని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కమిషన్ నివేదికను వారు తప్పుపట్టడం సహజమేనని వ్యాఖ్యానించారు. ఇది రాజకీయ నివేదికనో, ప్రభుత్వ నివేదికనో కాదని, ఇది స్వతంత్ర కమిషన్ ఇచ్చిన నివేదిక అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎవరు ఏ రకమైన విశ్లేషణలు చేస్తారన్నది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తన బావ (హరీశ్‌రావు) అవినీతి చేశారని, ఇందులో ఎవరెవరు కుమ్మక్కయ్యారో కవిత.. జస్టిస్ చంద్ర ఘోష్ కమిషన్‌కు నివేదిక ఇచ్చి ఉంటే బాగుండేదని సీఎం వ్యాఖ్యానించారు. కవిత అప్పుడు మాట్లాడకుండా, ఇప్పుడు ఇక్కడ ప్రశ్నించడం ఎందుకని, కోల్‌కతాకు వెళ్లి అడగమనండి అని పేర్కొన్నారు. కమిషన్ నివేదికపై ఊహాజనిత వార్తలు, కల్పనకు అవకాశం ఉండకూడదనే ఏ శషభిషలు లేకుండా అన్ని విషయాలను స్పష్టంగా మీడియాకు చెప్పానన్నారు.

సీఎం నిర్ణయాలు తీసుకుంటారన్నారు. తన సోదరుడికి మంత్రి పదవి ఇచ్చే స్టేజ్‌లో తాను లేనంటూ వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కేంద్ర పెద్దలు మాటిచ్చిన విషయం తనకు తెలియదన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. తాను మొదటి నుంచి ఎన్ఎస్‌యూఐ, కాంగ్రెస్ పార్టీలో ఉన్నానన్నారు. మంత్రి వర్గంలో నేనొక సీనియర్ మంత్రినని.. నేనెప్పుడూ తన మంత్రి పదవి కోసం ఢిల్లీ రాలేదంటూ ఆయన చెప్పుకొచ్చారు. రెండు నెలల్లో ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణానికి టెండర్లు పిలుస్తామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. సీఎం రేవంత్ రెడ్డి ట్రీమ్ లైన్ చేసుకుంటూ వెళ్తున్నారని మంత్రి అన్నారు. కాగా, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. మునుగోడు ప్రజల కోసం ఎంత దూరమైనా ప్రయాణం చేస్తానన్నారు. మళ్లీ ఏ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైన పోతా" అంటూ వ్యాఖ్యానించారు. "ఎల్‌బీ నగర్ నుంచి పోటీ చేస్తే నాకు మంత్రి పదవి వచ్చేది. మునుగోడు ప్రజల కోసం నేను మంత్రి పదవి వదులుకున్నాను. ..నేను పార్టీలోకి వచ్చినప్పుడు మంత్రి పదవి ఇస్తానన్నారు. భువనగిరి ఎంపీ స్థానాన్ని గెలిపించినప్పుడు కూడా మంత్రి పదవి ఇస్తామన్నారు. మంత్రి పదవి వస్తే మునుగోడు ప్రజలకు మంచి జరుగుతుందని ప్రజల ఆలోచన. పదవులను అడ్డుపెట్టుకొని సంపాదించే వాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవి అడగట్లేదు" అంటూ ఆయన చెప్పుకొచ్చారు.

# నేడు విజయవాడలో దేశంలోనే అతిపెద్ద గ్రీన్ స్కిల్లింగ్ డ్రైవ్... ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేశ్

అమరావతి: గ్రీన్ వర్క్ ఫోర్స్ విప్లవానికి కేంద్ర బిందువుగా మారేందుకు రాష్ట్రం శరవేగంగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు రేపు విజయవాడ నోవాటెల్ హోటల్ లో దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్ ను చేపడుతోంది. దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ ను శక్తివంతం చేయడంతో పాటు సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్ గా ఏపీ అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో ఈ డ్రైవ్ ను నిర్వహిస్తున్నాయి. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో 250కి పైగా పరిశ్రమల ప్రతినిధులు, ముఖ్యమైన అభివృద్ధి భాగస్వాములు హాజరుకానున్నారు. భారతదేశం 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్య లక్ష్యాన్ని సాధించేందుకు వేగంగా అడుగులు వేస్తుండగా... ఆంధ్రప్రదేశ్ ఈ గ్రీన్ వర్క్‌ఫోర్స్ విప్లవానికి కేంద్రబిందువుగా మారనుంది. భారతదేశంలోనే అతిపెద్ద గ్రీన్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ క్లీన్ ఎనర్జీ ఆర్థిక వ్యవస్థకు మానవ వనరుల కేంద్రంగా ఎదగనుంది.

వేలాది మంది యువతకు సోలార్, విండ్ ఎనర్జీ రంగాల్లో నైపుణ్య శిక్షణ

పునరుత్పాదక ఇంధన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది యువతకు సోలార్, విండ్ ఎనర్జీ రంగాల్లో తయారీ నుంచి ఇన్‌స్టలేషన్, ఆపరేషన్స్, నిర్వహణ వరకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. ఇది కేవలం నైపుణ్య శిక్షణ కార్యక్రమం మాత్రమే మాత్రమే కాకుండా క్లీన్ ఎనర్జీ, వాతావరణ మార్పులకు తగ్గ నైపుణ్యాల అభివృద్ధికి, పరిశ్రమల వృద్ధికి దోహదపడే విధంగా రూపొందించారు. 2030 నాటికి 160 గిగావాట్ల సోలార్ మరియు విండ్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని కార్యాచరణ రూపొందించారు. ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిలో మాత్రమే కాకుండా గ్లోబల్ టాలెంట్ ఎగుమతిదారుగా కూడా నిలవనుంది. ఈ సమావేశంలో మూడు హై-ఇంపాక్ట్ ప్యానెల్ డిస్కషన్స్ నిర్వహించనున్నారు. సోలార్, విండ్ పరిశ్రమల దిగ్గజాలు... పాలసీ మేకర్లు, శిక్షణ సంస్థలతో కలిసి డిమాండ్ ఆధారిత, పరిశ్రమల అవసరాలకు తగ్గ వర్క్ ఫోర్స్ అభివృద్ధికి రోడ్‌మ్యాప్ రూపొందించనున్నారు. అదనంగా ప్రైవేట్ సెక్టార్ గ్రీన్ స్కిల్లింగ్ టాస్క్‌ఫోర్స్‌ను కూడా ప్రారంభించనున్నారు.

## కొందరికి డబ్బున్నా పేదలను ఆదుకునేందుకు మనసు రాదు: సీఎం చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిర్మూలనకు చేపట్టిన పీ-4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్-పార్టనర్‌షిప్) కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే లక్ష్యమని, ఈ కార్యక్రమం ఈ నెల 19 నుంచి అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. సచివాలయంలో మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్ష నిర్వహించారు. సీఎం మాట్లాడుతూ, మార్గదర్శుల ఎంపికలో ఎవరినీ బలవంతం చేయకుండా స్వచ్ఛందంగా జరగాలని సూచించారు. "మార్గదర్శుల చిన్న సాయం పేదలకు కొండంత అండగా ఉంటుంది. బంగారు కుటుంబాలకు భావోద్వేగ బంధం, చేయూత అవసరం" అని పేర్కొన్నారు. సీఎస్ఆర్ నిధులతో బిల్ గేట్స్, వేదాంత వంటి సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయని, ప్రజల ఆస్తిగా 'జీరో పావర్టీ మిషన్' అమలు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు 9,37,913 బంగారు కుటుంబాలను గుర్తించినట్లు, 1,03,938 మందిని మార్గదర్శులుగా ఎంపిక చేసినట్లు సీఎం తెలిపారు. 10 లక్షల కుటుంబాల అవసరాలను 11 ప్రశ్నల ద్వారా ఏఐ సాయంతో విశ్లేషించగా, 31% మంది ఉద్యోగ అవకాశాలు, 22% మంది వైద్య చికిత్స, 9% మంది చిన్న వ్యాపారాల విస్తరణకు సాయం కోరినట్లు వెల్లడించారు. గ్రామాలు, మండలాల వారీగా దత్తత కార్యక్రమంలో పాల్గొనేందుకు పలువురు ముందుకొస్తున్నారని, తాను 250 కుటుంబాలను దత్తత తీసుకున్నానని, ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని చంద్రబాబు వివరించారు. కొందరు మంచి పనులను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తుంటారని అన్నారు. మరికొందరు డబ్బు ఉన్నా పేదలను ఆదుకునేందుకు మనసు రాదని అన్నారు. ఇంకొందరికి మనసు ఉన్నా సేవా కార్యక్రమాలు చేసేందుకు తగిన సమయం ఉండదని చంద్రబాబు పేర్కొన్నారు. అటువంటి వారిని గుర్తించి మార్గదర్శనం చేయాలని అధికారులకు సూచించారు. నేడు బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే రేపు మార్గదర్శి అవ్వొచ్చని అన్నారు.

## చంద్రబాబుపై గౌరవంతో సింగపూర్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది: ఏపీ మంత్రి నారాయణ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో స్విస్ ఛాలెంజ్ విధానంలో స్టార్టప్ ప్రాజెక్టుల విషయంలో ముందుకు రాలేమని సింగపూర్ సంస్థల కన్సార్షియం స్పష్టం చేసిందని, అయితే సాంకేతిక సహకారం అందిస్తామని వెల్లడించిందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. అంతే కాకుండా ఇతర ప్రాజెక్టుల్లో పాలుపంచుకోవడానికి హామీ ఇచ్చిందని చెప్పారు. సింగపూర్‌లో వ్యర్థాల నిర్వహణకు అమలు చేస్తున్న విధానాలను పరిశీలించామని మంత్రి తెలిపారు. ఇటీవల సింగపూర్ పర్యటనకు వెళ్లి వచ్చిన మంత్రి నారాయణ నిన్న విజయవాడలో మీడియాతో మాట్లాడారు. రాజధాని నిర్మాణాలపై 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం సింగపూర్ సంస్థల కన్సార్షియంతో చేసుకున్న ఒప్పందాలను గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడమే కాకుండా సీఐడీ అధికారులను సింగపూర్ పంపి, ప్రాజెక్టులపై ఒప్పందాలు చేసుకున్న సంస్థలను విచారణ పేరుతో వేధించిందని మండిపడ్డారు. సీఐడీ అధికారుల విచారణతో సింగపూర్ ప్రభుత్వం తీవ్ర వేదనకు గురయిందని తెలిపారు. అయితే, సింగపూర్ ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం మధ్య స్నేహపూర్వక బంధం దెబ్బతినకూడదన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబు ఆ దేశ పర్యటనకు వెళ్లి అధ్యక్షుడిని, సీనియర్ మంత్రులను కలిసి చర్చించారని చెప్పారు. చంద్రబాబుపై గౌరవంతో వారు ఎంతో సానుకూలంగా స్పందించారని తెలిపారు. రాష్ట్రానికి కావాల్సిన మద్దతు అందిస్తామని అక్కడి ప్రభుత్వం ప్రకటించిందని మంత్రి నారాయణ వివరించారు.

## ఆర్టికల్ 370 రద్దుకు ఆరేళ్లు.. దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్


అమరావతి: జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక స్వయంప్రతిపత్తిని కల్పించిన ఆర్టికల్ 370ని రద్దు చేసి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నిర్ణయం దేశ ఐక్యత, సమానత్వాన్ని బలోపేతం చేసే దిశగా వేసిన ఒక చారిత్రాత్మక ముందడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు. 2019 ఆగస్టు 5న కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ చట్టం రద్దుతో జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా (జమ్మూకశ్మీర్, లడఖ్) విభజించారు. ఈ ఆరో వార్షికోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. ఈ నిర్ణయం దేశంలోని అన్ని రాష్ట్రాల మధ్య సమానత్వాన్ని పెంపొందించిందని, జాతీయ సమగ్రతను మరింత బలపరిచిందని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో పాలన, మౌలిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధి రంగాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని ఆయన నొక్కి చెప్పారు. అధికారిక గణాంకాల ప్రకారం, 2019 నుంచి ఇప్పటివరకు ఆ ప్రాంతంలో సుమారు 5,600 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు వచ్చాయని, మరో 66,000 కోట్ల రూపాయల విలువైన ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. ఈ పరిణామాలు కశ్మీర్ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు రాజ్యసభలో 125-61, లోక్‌సభలో 370-70 ఓట్ల తేడాతో భారీ మెజారిటీతో ఆమోదం లభించింది. ఈ నిర్ణయం దేశ సమైక్యతను, రాజ్యాంగ సమగ్రతను కాపాడటానికి తీసుకున్న సాహసోపేతమైన చర్యగా పవన్ కల్యాణ్ వంటి నేతలు అభివర్ణిస్తున్నారు.

## ఏపీ బలంగా పుంజుకుంటోంది... ఈ వసూళ్లే నిదర్శనం: మంత్రి నారా లోకేశ్

**జూలైలో రికార్డు స్థాయిలో రూ.3,803 కోట్ల జీఎస్టీ వసూళ్లు**

**గత ఏడాదితో పోలిస్తే 14 శాతం వృద్ధి నమోదు అని లోకేశ్ వెల్లడి**

**దక్షిణాది రాష్ట్రాల్లో ఇదే అత్యధిక వృద్ధి రేటు అని వివరణ**




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటోందని, దీనికి నిదర్శనంగా జూలై నెలలో జీఎస్టీ వసూళ్లు సరికొత్త రికార్డు సృష్టించాయని రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మంగళవారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఈ వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో 2017లో జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకూ ఎన్నడూ లేనంతగా 2025 జూలై నెలలో రూ.3,803 కోట్లు వసూలైనట్లు లోకేశ్ పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 14 శాతం అధికమని ఆయన వివరించారు. ఈ వృద్ధి రేటు దక్షిణాది రాష్ట్రాల్లోనే అత్యధికమని, దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో మూడో స్థానంలో నిలిచిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. "ఆంధ్రప్రదేశ్ మళ్లీ పుంజుకుంది, ఇది ఆరంభం మాత్రమే" అని ఆయన తన ఎక్స్ ఖాతాలో వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కీలక అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా విజయవాడలో బుధవారం 'ఎంపవరింగ్ ఇండియాస్ గ్రీన్ ఫ్యూచర్' పేరుతో గ్రీన్ స్కిల్లింగ్ సదస్సును నిర్వహించనుంది. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ స్కిల్లింగ్ కార్యక్రమంగా దీన్ని అభివర్ణిస్తున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో బీర్కూర్ లయన్స్ భవనంలో డాక్టర్ సతీష్ 22 మంది పేషంట్లను ఉచిత కంటి పరీక్షలు చేయడం జరిగింది, అందులో ముగ్గురు పేషంట్లను బోధన్ లయన్స్ హాస్పిటల్ కి సర్జరీ పర్పస్ రీఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలే రమేష్ మరియు కిషోర్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్ ఏ.పి.ఎం గంగాధర్ కు ఘనసన్మానం



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల ఐకెపి ఏ.పీ.ఎం గంగాధర్ యాదవ్ ఇటీవల బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఐకెపి సిబ్బంది మహిళ సమాఖ్య సభ్యుల ఆధ్వర్యం లో స్త్రీ శక్తి భవనం లో ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సుభద్ర , శ్రీనిధి మేనేజర్ మహేందర్ సీసీలు మహేందర్ పండరి భూమయ్య నాగలక్ష్మి అకౌంటెంట్ దశరథ్ పండరి తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి శాలువతో సన్మానించిన....

ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అల్కలంబా



రామగుండం మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్): మంగళవారం అనగా తేదీ 05.08.2025 ఈ రోజు ఢిల్లీ లో ఇంద్రభవన్ లో అల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఆల్కలంబా రామగుండం నియోజక వర్గం శాసనసభ్యులు గౌరవ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ కి శాలువాతో సన్మానించడం జరిగింది.

## గాజాలో ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని ఖండిద్దాం



అంబేద్కర్ విద్యార్థి యువజన సమైక్య సంఘం అధ్యక్షులు కోలా నవీన్ కుమార్

కొనిజర్ల, ఆగస్టు 5, రిపోర్టర్-నవీన్(శుభోదయం న్యూస్): గాజాలోని ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని ఖండించాలని పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న దుర అహంకార దాడులను ఖండించాలని అంబేద్కర్ విద్యార్థి యోజన సమైక్య సంఘం అధ్యక్షులు కోలా నవీన్ కుమార్ యువతకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను నిరసిస్తూ ఖమ్మంలోని పాలస్తీనా సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలో నిరసన,శాంతి ర్యాలీ ఈనెల ఏడో తారీఖున ఖమ్మంలోని పెవిలియన్ గ్రౌండ్ నుంచి జడ్పీ సెంటర్ వరకు ఆ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని పాలస్తీనా చిన్నారుల భవితవ్యాన్ని చిదిమేస్తున్న ఇజ్రాయిల్ దుర అహంకార దాడులను తీవ్రంగా ఖండించాలని ప్రజలు మేధావులు యువత అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## దోమలపై సమరం
## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ఆగస్టు 5 శుభోదయం న్యూస్ (మల్లొడ్డికృష్ణ): డ్రైనేజీలు క్లీనింగ్ చేయాలి, ట్యాంకులు శుభ్రపరచాలి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందాలి. నీరు నిల్వ ఉండకూడదు, దోమలు పుట్టకుండా - కుట్టకుండా ప్రణాళిక బద్ధమైన చర్యలు..మెదక్ మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక పారిశుధ్య



కార్యక్రమాలను పరిశీలించిన కలెక్టర్....జిల్లాలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం 04 రోజులు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు మొదటి రోజులో భాగంగా కలెక్టర్. మెదక్ జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా వివిధ వార్డులను సందర్శిస్తూ పాత టైర్లు, గోళాలు, నీరు నిల్వ ఉండు వాటిని పరిశీలించి దగ్గరుండి పారబోయించారు. నిల్వ ఉండు ప్రదేశాల్లో దోమలు గుడ్లు పెట్టి లార్వాలను ఉత్పత్తి చేసి దోమల సంతతిని పెంపొందించుకొని క్యూలెక్స్, ఎనా పిల్స్, దోమల రూపంలో మలేరియా, డెంగ్యూ విష జ్వరాలతో పాటు ప్రజలకు అంటూ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని దోమల నిర్మూలన లక్ష్యంగా పనిచేయాలన్నారు. మున్సిపాలిటీలు,జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో తప్పనిసరిగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించవలెను. అని ఇందులో భాగంగా డ్రైడే యాక్టివిటీస్ నిర్వహించవలెనని తెలిపారు తెలిపారు. గ్రామపంచాయతీలోని పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు ,ఏఎన్ఎంలు, ఎస్ ఎస్ జి మెంబర్లు మరియు మల్టీపర్పస్ వర్కర్లు ఒక టీం గా ఏర్పడి ప్రతి ఇంటి ఇంటిని సందర్శించి ఆ ఇంటిలోని పరిసరాల్లో గల నీటి తొట్లు ,పాత టైర్లు కొబ్బరి బోండాలు పూలకుండీలు ,ప్లాస్టిక్ బకెట్లు మొదలైన వాటిని పరిశీలించవలెనని చెప్పారు. అట్టి నిల్వ ఉన్న నీళ్లలో దోమల లార్వా లేకుండా నీళ్లను తొలగించవలెను. అన్నారు పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించవలెను. చెప్పారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా గ్రామాలను సందర్శించి లార్వా లేకుండా అన్ని ఇండ్లు ఉండే విధంగా చూడాలన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా చూడవలెను అదేవిధంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థులు సబ్బుతో చేతులు కడుక్కునే విధంగా అవగాహన కల్పించవలెను. అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారత్న నేషనల్ అవార్డుకు ఎంపికైన
## విశ్వభారతి విద్యాసంస్థల అధినేత బందారపు యాదగిరి గౌడ్



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):విద్యారత్న నేషనల్ అవార్డు 2025 సంవత్సరమునకు గాను ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి విశ్వభారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు ప్రకటించారు. అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ మరియు బిఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతిఏటా ప్రజా ఉద్యమకారులకు సంఘ సేవకులకు రచయితలకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ ఐదవ తేదీన ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతిలో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమీ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. సౌత్ ఇండియాలోని ఆరు రాష్ట్రాలైన తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక కేరళ తమిళనాడు మరియు పుదిచ్చే రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలియజేశారు. ఈ అవార్డు లెటర్ అందజేసిన వారిలో బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాన్ల విష్ణు, అవార్డు సెలెక్షన్ కమిటీ మెంబర్ బాధే వెంకటేశం ,కనుకుంట్ల విజయ కుమార్ ,మకర అజిత్ కుమార్ తదితరులు ఉన్నారు. జాతీయస్థాయి విద్యారత్న అవార్డు రావడం పట్ల విశ్వభారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు 32 సంవత్సరాలుగా విద్యారంగంలో చేస్తున్న సేవలు గాను స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ అవార్డు రావడానికి సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రామగుండం ట్రస్మా నాయకులు అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు చైర్మన్ కు విద్యారత్న నేషనల్ అవార్డు రావడం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యారత్న నేషనల్ అవార్డు 2025 సంవత్సరమునకు గాను విశ్వభారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు ప్రకటించారు. అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ మరియు బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతిఏటా ప్రజా ఉద్యమకారులకు సంఘ సేవకులకు రచయితలకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ ఐదవ తేదీన ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతిలో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమీ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. సౌత్ ఇండియాలోని ఆరు రాష్ట్రాలైన తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక కేరళ తమిళనాడు మరియు పుదిచ్చే రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలియజేశారు. ఈ అవార్డు లెటర్ అందజేసిన వారిలో బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాన్ల విష్ణు, అవార్డు సెలెక్షన్ కమిటీ మెంబర్ బాధే వెంకటేశం ,కనుకుంట్ల విజయ కుమార్, మకర అజిత్ కుమార్ తదితరులు ఉన్నారు. జాతీయ స్థాయి విద్యారత్న అవార్డు రావడం పట్ల విశ్వభారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. 32 సంవత్సరాలు గా విద్యారంగంలో చేస్తున్న సేవలు గాను స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ అవార్డు రావడానికి సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ గారికి వారి కమిటీ మెంబర్స్ కు ధన్యవాదాలు తెలియజేశారు. రామగుండం ట్రస్మా నాయకులు అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు చైర్మన్ కు విద్యారత్న నేషనల్ అవార్డు రావడం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు.

## భూ భారతి విధుల పై సమీక్షా : ఆర్డీవో



పాపన్నపేట, ఆగస్టు 05 (శుభోదయం న్యూస్) మల్లొడ్డికృష్ణ : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంను రెవెన్యూ అధికారులు పటిష్టంగా అమలు చేయాలని ఆర్డీవో రమాదేవి ఆశాఖ సిబ్బందికీ ఆదేశించారు. మంగళవారం పాపన్నపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంబంధిత ధ్రువ పత్రాలను పరిశీలించారు. సమస్యలను పరిష్కరించాలని వారికీ సూచించారు. ఈసందర్బంగా తహసీల్దార్ సతీష్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పీ ప్రైమరీ పీఎంశ్రీ పథకాన్ని అంగన్వాడీలకు అనుసంధానం చేయాలి

సిఐటియూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 4:- అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ప్రీ-ప్రైమరీ విద్యను ప్రారంభించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్ లు పెద్ద ఎత్తున రామాయంపేట సీడీపీఓ స్వరూప రాథోడ్,తహసీల్దార్ రజనీ కుమారిలకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బాలమణి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో 3 నుంచి 5 సంవత్సరాల పిల్లలకు సుమారు 40 సంవత్సరాలుగా అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సేవలందిస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను అంగన్‌వాడీల ద్వారానే సమర్థవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ పీఎంశ్రీ విద్యకు అదనపు పాఠశాలలు ప్రారంభిస్తే,మూడు నుంచి ఐదు సంవత్సరాలు విద్యార్థులందరూ ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో చేరితే,అంగన్వాడి కేంద్రాలు ఎత్తేసే ప్రమాదం ఉందన్నారు. ప్రీ ప్రైమరీ పీఎంశ్రీ పథకాన్ని కూడా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారానే నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆ చిన్నారుల విద్యా బోధన బాధ్యతను అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ కు ఇవ్వాలని,విద్యా వాలంటీర్లకు ఇచ్చే వేతనాన్ని అంగన్‌వాడీ



టీచర్స్,హెల్పర్స్ కు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సంబంధిత పనులే కాకుండా అదనపు పనులను అంగన్వాడిలకు అప్పగించడం ప్రభుత్వం మానుకోవాలన్నారు. అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించకపోతే కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల బాధ్యులు గౌతం మంజుల అంగన్‌వాడీల రామాయంపేట ప్రాజెక్టు అధ్యక్షురాలు మంగ,కార్యదర్శి శ్యామల,అంగన్వాడి టీచర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా క్రియా సంఘ్
## జనరల్ సెక్రెటరీ షేక్ నయీమ్ జన్మదిన వేడుకలు



తెలంగాణ స్టేట్ బ్యూరో,దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్),ఆగస్టు 5: క్రియా సంఘ్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ జనరల్ సెక్రటరీ షేక్ నయీమ్ జన్మదిన వేడుకలు రసూల్ పుర లోని కె ఎస్ ఎస్ చారిటబుల్ హాస్పిటల్ లో మంగళ వారం ఘనంగా జరిగాయి. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేయించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ పేదప్రజల కోసం క్రియా సంఘ్ సొసైటీ చేస్తున్న సేవలు అభినంద నియమని అన్నారు. కరోనా విపత్కర పరిస్థితిలో నగర వ్యాప్తంగా రేషన్ కిట్లు. బియ్యం. నిత్యం అన్నప్రసాద వితరణ చేసారని అన్నారు. నయీమ్ ఆధ్వర్యంలో నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమం లో ఇటుక గోపి. మల్లేష్. యాదగిరి. సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెల్లగుంటపై దాడిని ఖండించిన దళిత సంఘాలు



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలు మండలంలోని తెల్లగుంట దళితకాలనీపై అదేమండలానికి చెందినసిద్ధనపాలెంగ్రామస్తులు ఒకప్రేమవ్యవహారమైదాడికి పాల్పడినసంఘటనచోటు చేసుకుంది. ఈవిషయమైపోలీస్ స్టేషన్లోఫిర్యాదుచేసినప్పటికీ ఇంతవరకు చర్యలుతీసుకోక పోవడంపై మంగళవారందళిత సంఘాలుఆ ందోళనచేపట్టాయి. ఎంతప్రేమవ్యవహారం అయినప్ప టికీఒకదళితకాలనీపై సామూహికంగా, విచక్షణారహితంగామహిళలపై జరిపినదాడిని,దళితసంఘాలు



ఖండించాయి. ఈసంఘటనపై పోలీసులుతక్షణంస్పందించి అవసరమైనచర్యలుతీసుకుని బాధితకుటుంబాలకున్యాయంజరిగేలాచూడాలనివారువిజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్లు సాల్మన్ రాజు, ప్రముఖ న్యాయవాది గడ్డం అంబేద్కర్ బీమా అర్మీ స్టేట్ నాయకులు పొంగులూరు ప్రసాద్, బొంగులూరు సుధాకర్, దానం మాల్యాద్రి, గంగపట్నం సతీష్, ఎం బేటీ శ్రీనివాసులు, అరుణ తదితర అంబేద్కర్ యువజన సంఘం కార్యకర్తలు, బి ఎస్ పి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామాయంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఫర్నిచర్ డెస్కులు అందజేత




రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 4 మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు లయన్స్ ఇంటర్నేషనల్ 320లో భాగంగా మంగళవారం నాడు లయన్స్ క్లబ్ మెదక్ జిల్లా అధ్యక్షులు దేమే యాదగిరి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ డాక్టర్ టివిపి చారి సహకారంతో డిగ్రీ కళాశాలకు తరగతి గదిలో విద్యార్థులు కూర్చుండేందుకు లక్ష రూపాయలు వెచ్చించి 25 ఫర్నిచర్ డెస్కులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్ జిల్లా ఉప గవర్నర్ విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా లయన్స్ ఉప గవర్నర్ విజయలక్ష్మి మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులు చదువులో ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలన్నారు. దాన్ని ప్రతి విద్యార్థి ఆచరణలో పెట్టి కళాశాల అధ్యాపక బృందానికి అనుదినం చదివిన చదువును వారికి అప్పగించే విధంగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మీకు వయస్సు అవకాశాలు ఎన్నో ఉన్నాయని చదువు పట్ల మక్కువ పెట్టి శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని సూచించారు. మనం తెలుసుకున్నది కొంచమే గాని ఇంకా ఎంతగానో మన జీవితంలో తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. ప్రతి విద్యార్థి ఉదయం వార్తాపత్రికలు చదువుతూ విజ్ఞానాన్ని సంపాదించుకొని ఎదగలన్నారు. ఇటు కళాశాలకు అటు సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ టివిపి చారి మాట్లాడుతూ మనం నివసించే ఈ ప్రకృతిలో మనం సమాజానికి సేవ చేయవలసిన పని మనందరిపై ఉందన్నారు. రామాయంపేటలో ఇక్కడ డిగ్రీ కళాశాల మంజూర అయిందని విద్యార్థులకు కనీసం కూర్చోవడానికి ఫర్నిచర్ లేదని తన దృష్టికి వచ్చిందన్నారు. సమాజంలో ఎక్కడైనా ఒక సమస్య ఉందంటే అక్కడికి వెళ్లి వారికి మనం తోచిన సహాయ సహకారాలు అందించడం మనందరి బాధ్యతన్నారు. విద్యార్థులు జీవితంలో ఎదగాలంటే రేపు చేసే పనిని ఈరోజే చేయడం ప్రతి విద్యార్థి ఎప్పటికప్పుడు చదువును నిర్లక్ష్యం చేయకుండా శ్రద్ధగా చదవడం అలవర్చుకోని మీ బంగారు భవిష్యత్తుకు పునాది వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ సంజయ్ గుప్తా జోనల్ చైర్మన్ మల్లేశం గౌడ్ లయన్స్ క్లబ్ మెదక్ జిల్లా అధ్యక్షుడు దేమే యాదగిరి జిల్లా ఉపాధ్యక్షుడు ఎలేటి రాజశేఖర్ రెడ్డి లయన్స్ కోశాధికారి తిరుపతి గౌడ్ క్లబ్ మెంబర్ వంగరి కైలాస్ లయన్స్ క్లబ్ డాక్టర్ టివిపి చారి లయన్స్ జిల్లా ఉప గవర్నర్ విజయలక్ష్మి డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ హుస్సేన్ కళాశాల లెక్చరర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# దివిసీమలో సోలార్ 200 యూనిట్స్ పూర్తి చేయించిన నడ కుదిటి సుబ్రహ్మణ్యేశ్వరరావుకి సన్మాన కార్యక్రమం





అవనిగడ్డ, (శుభోదయం న్యూస్):పర్యావరణ హితంగా..వనరులను మితంగా వాడుకుంటూ జీవించడానికి పీఎం సూర్య ఘర్ పథకం ఎంతో ఉపయోగకరం మధ్య మండల విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీ సీపీ డీసీఎల్) ఏడిఈ నడకుదిటి సుబ్రహ్మణ్యేశ్వర రావు కోడూరు మండల కేంద్రంలోని డాక్టర్ యద్దనపూడి గోపాలకృష్ణయ్య నివాసంలో మంగళవారం ఉదయం దివి సీమలో 200వ సోలార్ యూనిట్ కోట వెంకట సుబ్బారావు నివాసంలో 201 సోలార్ యూనిట్ ఇన్వాలేషన్ కార్యక్రమలు వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏడీఈ మాట్లాడుతూ బ్యాంకుల సహకారంతో ఈఎంఐ వాయిదాలు చెల్లించుకుంటూ మధ్య తరగతి వారు సైతం సౌర విద్యుత్ వ్యవస్థను తమ ఇళ్లపై ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు.తద్వారా వారికి విద్యుత్ బిల్లులు భారం తగ్గిపోవడమే కాకుండా మిగులు విద్యుత్తును సంస్థకు విక్రయించి అదనపు ఆదాయాన్ని సైతం గడించొచ్చని వివరించారు. యూనియన్ బ్యాంకు మేనేజర్, పి.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ వినియోగం మరింత పెరగాలని పీఎం సూర్యాఘర్ సబ్సిడీని కోడూరు మండలం ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు.స్టేట్ బ్యాంక్ కోడూరు శాఖ మేనేజర్ జి సౌమ్య శ్రీ మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన పియం సూర్యాగర్ సబ్సిడీతో పాటుగా అతి తక్కువ రేట్ ఆఫ్ ఇంట్రెస్ట్ తో లోను సదుపాయం కలదు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోడూరు ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ జి సౌమ్య శ్రీ యూనియన్ బ్యాంక్ మేనేజర్ పి ఉదయ్ కుమార్ కోడూరు మండలం విద్యుత్ శాఖ ఏఈ కంచర్ల గోపీచంద్ పి సత్యనారాయణ అన్నం సురేంద్రనాథ్ అద్దనపూడి చైతన్య సత్య సాయి కోట వెంకట సుబ్బారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ అక్రమ నిర్బంధంపై సీపీకి "జర్నలిస్టుల పిర్యాదు"

### శాంతిభద్రతల పరిరక్షణలో జర్నలిస్టుల సహకారం అవసరం

### మెరుగైన సమాజం కోసం కలసి పని చేయాలి: సీపీ సీవీ ఆనంద్



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), ఆగస్ట్ 05: ఛోటా న్యూస్ యాప్ పైన కేసును నమోదు చేయడంపైన, అదే విధంగా సికింద్రాబాద్ బిగ్ టీవీ జర్నలిస్టు నర్సింగ్ రావును అన్యాయంగా నిర్బంధించడంపై జర్నలిస్టులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్టులు, నార్త్ జోన్ జర్నలిస్టుల ప్రతినిధి బృందం, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ను కలిసి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీపీ స్పందిస్తూ కేసును తొలగిస్తామని హామీ నివ్వడంతో పాటు మరొక్కసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. సీపీ మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసుల పాత్రతో పాటు జర్నలిస్టుల సహకారం కూడా ఎంతైనా అవసరమని తెలిపారు. వార్తా ప్రసారంలో సమ్యమానం పాటించాలని, వీడియోల ప్రసారంలోను సున్నితమైన అంశాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ వాస్తవాల ఆధారంగా ప్రచురించిన చోటా న్యూస్ అప్‌పై ఇలా క్రిమినల్ కేసు నమోదు చేయడం మీడియా స్వేచ్ఛను హరించడమేనని సీపీ దృష్టికి తీసుకువచ్చారు. ఇకపై ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. సీపీ స్పందన పట్ల జర్నలిస్టులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం, ప్రధాన కార్యదర్శి చందు, పలు ప్రముఖ మీడియా సంస్థల ప్రతినిధులు గోపి యాదవ్, నగేష్, కునాల్, సురేష్, రత్న కుమార్, రాఘవ, ప్రవీణ్, నార్త్ జోన్ జర్నలిస్టులు రమేష్, నర్సింగ్, శ్రీకాంత్, బాలకృష్ణ, నరేష్, వంశీ, వాసు, మల్లికార్జున్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## కర్నూల్ రోడ్ లో డ్రైనేజీని ఆధునికరించాలి



ఒంగోలు, శుభోదయం న్యూస్:కర్నూల్ రోడ్డు షాప్ ఓనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం సీసీ కే ఆర్ కాన్ఫరెన్స్ హాల్ నందు అసోసియేషన్ అధ్యక్షులు చే రెడ్డి లక్ష్మణ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది ఆయన మాట్లాడుతూ కర్నూల్ రోడ్డు వ్యాపారస్తులు మన శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు గారిని కలిసి మన సమస్యలు విన్నవించుకోవాలని తెలిపారు మన సంస్థ సభ్యత్వం కర్నూల్ రోడ్ లోని వ్యాపారస్తులు అందర్నీ చేర్చాలని అన్నారు కార్తీకమాసం సందర్భంగా వ్యాపారస్తుల కుటుంబాలతో విహారయాత్ర ఏర్పాటు



చేయాలని తెలిపారు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ వర్షం వచ్చినప్పుడు కర్నూల్ రోడ్డు మొత్తం మోకాళ్ళ లోతు నీళ్లతో మునిగి ప్రజలకు వ్యాపారస్తులకు ఇబ్బందికరంగా ఉందని ఈ డ్రైనేజీని ఆధునికరించాలని భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరారు. సంస్థ కోశాధికారి ఉన్నవ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కర్నూల్ రోడ్డుకు దక్షిణ కేబి రెస్టారెంట్ వైపు ఫుట్ పగలగొట్టి డ్రైనేజీలో పూడిక తీశారు అక్కడ హెూటల్స్ లాడ్జిలు నుంచి వచ్చే పదార్థాల వల్ల దుర్గంధం వ్యాపించి వ్యాపారస్తులకు ప్రజలకు అసౌకర్యంగా ఉన్నది మునిసిపల్ కమిషనర్ గారు కలగజేసుకొని ఆ డ్రైనేజీ మూతలు ఏర్పాటు చేసి దుర్గంధం నుంచి వ్యాపారస్తులకు ఇబ్బంది లేకుండా చేయాలని చుండూరి పెట్రోల్ బంకు వద్ద కొరవ కాలువ నిర్మాణం చేపట్టాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో కర్నూల్ వ్యాపారస్తులు బత్తుల ముసలారెడ్డి కొల్లా మధు పార్థసారథి అబ్బూరి లక్ష్మీనారాయణ వేణు రాజు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించాలి



పాపన్నపేట ఆగస్టు 5 శుభోదయం న్యూస్ (మల్దొడ్డి కృష్ణ): గ్రామాలలో ఫీవర్ సర్వేను వైద్య సిబ్బంది సక్రమంగా అమలు చేయాలని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ వ్యాఖ్యానించారు. మంగళవారం పోడ్చన్ పల్లి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జ్వరాల తో వచ్చే రోగులకు అందించే వైద్యా వివరాలను జిల్లా కార్యాలయానికి తెలపాలన్నారు. పలు రికార్డులను పరిశీలించి,ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికీ తగు సూచనలు చేశారు. మెడికల్ ఆఫీసర్ ప్రదీప్ రావు,వైద్య సిబ్బంది యశోద,ఆలీ,ఇంద్ర,హాజీ,ఆశా కార్యకర్తలు ఉన్నారు.



## కులుకు భజన కళాకారుడు సగిలి పుల్లయ్య ఆకస్మిక మరణం



బద్వేల్ నియోజక వర్గం రిపోర్టర్ - శివారెడ్డి(శుభోదయం న్యూస్): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం కలసపాడు మండలం చెందిన పుల్లయ్య తెలుగు రాష్ట్రాలలో ప్రఖ్యాతిగాంచిన కులుకు భజన కళాకారుడు హంస అవార్డు గ్రహీత సగిలి పుల్లయ్య సోమవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందాడు... పొద్దుటూరు సమీపంలోని ఓ గ్రామంలో భజన కార్యక్రమంలో ఉండగా ఆయన కుప్పకూలిపోయారు. వెంటనే పొద్దుటూరు వైద్యశాలకు తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. పుల్లయ్య కలసపాడు మండలం లింగారెడ్డి పల్లె పంచాయతీలోని హృదయపేట గ్రామానికి చెందినవారు. చిన్ననాటి నుండే భజనలో ఆరితేరి రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలలో కూడా భజన ప్రదర్శనలు ఇచ్చి ప్రఖ్యాతి గాంచారు. మంగళవారం ఆయన మృతదేహాన్ని హృదయపేట తీసుకువచ్చి ప్రజల సందర్శనార్థం ఉంచారు.

## ఆర్థికంగా వృద్ధి చెందినవారు దిగువ స్థాయిలో ఉన్న వారిని దత్తత తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల రిపోర్టర్ / మోహన్ (శుభోదయం న్యూస్): పి4లో పథకం అమలులో భాగంగా నంద్యాల పట్టణం బొమ్మల సత్రం క్రాంతి నగర్ కు చెందిన పేద బంగారు కుటుంబంలోని విద్యార్థి ఎం.రోహన్ సాయి వార్షిక హాస్టల్ ఫీజు నిమిత్తం రూ.50వేల ఆర్థిక సాయం అందజేసిన ప్రభుత్వ ఉపాధ్యాయులైన మార్గదర్శుల దాతృత్వం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో ఆర్థిక సహాయం చెక్కును తల్లిదండ్రుల సమక్షంలో కలెక్టరు చేతుల మీదుగా విద్యార్థికి అందజేశారు.నంద్యాల పట్టణం బొమ్మల సత్రం క్రాంతి నగర్ కు చెందిన మారెళ్ళ రమేష్ నాయుడు, మారెళ్ళ లక్ష్మీ దపతులకు ఇద్దరు పిల్లలు. రమేష్ నాయుడు పక్షవాతంతో ఎలాంటి ఉపాధి లేకుండా ఉన్నారు. వీరి భార్య కుటుంబ పోషణ కోసం క్రాంతి నగర్ రామాలయంలో స్వీపర్ గా పని చేస్తోంది. వీరి పెద్ద కుమారుడు మారెళ్ళ రోహన్ సాయి కష్టపడి చదివి పాలిటెక్నిక్ డిప్లొమాలో 94 శాతం పర్సంటేజ్ తెచ్చుకున్నారు. 2025 ఎంసెట్ లో ఉత్తీర్ణత పొంది విజయనగరం ఎంవిజీఆర్ ఇంజనీరింగ్ కాలేజి లో బిటెక్ 2వ సంవత్సరంలో ఉచిత సీటు పొందారు. అయితే అక్కడి హాస్టల్ లో ఉండడానికి వార్షికంగా రూ.50వేలు కట్టాలి. వీరి కుటుంబ పరిస్థితి తెలుసుకున్న క్రాంతినగర్ కు చెందిన దంపతులు.. కె. సాంబశివుడు, కె.శివకుమారిలు ప్యాపిలి మండలం నేరేడుచర్ల గ్రామం ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయుడుగా మరియు పాణ్యం మండలం మద్దూరు గ్రామం ఎంపిపిఎస్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు.

## అంగన్వాడి ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టుపరిధిలోని కావలి, బోగోలు,అల్లూరు దగదర్తి మండలాలలో ఖాళీగాఉన్న అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులఉద్యోగాలభర్తికి మంగళవారంప్రాజెక్టుఅధికారిసౌజన్య నోటిఫికేషన్ విడుదలచేశారు. బోగోలుమేజర్ పంచాయతీకప్పరాల తిప్పలోతల్లిపాల వారోత్సవాలలోపాల్గొన్నఆమెమాట్లాడుతూ ప్రాజెక్టుపరిధిలో4కార్యకర్తలు ,28మంది సహాయకులఉద్యోగాలు ఖాళీలుఉన్నాయని,అర్హులైన అభ్యర్థులుఈనెల5వతేదీనుండి26వతేదీ లోపలధరఖాస్తుచేసుకోవాలన్నారు. అభ్యర్థులు పదవతరగతి పాస్ అయిఉండి01.07.25 నాటికి21సంవత్సరాలుని ండి35సంవత్సరాలువి ంచనివారై, స్థానికవివాహితమహిళలై ఉండాలన్నారు.అభ్యర్థులఎంపికప్రభుత్వ నిబంధనలకులోబడిజరుగుతుందనిఆమె తెలిపారు.

## ఒంటిమిట్టలో జడ్పిటిసి ఎన్నికల ప్రచార కార్యక్రమం...



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): ఈరోజు ఒంటిమిట్ట జడ్పిటిసి ఇరగమ్ రెడ్డి సుబ్బారెడ్డికి మద్దతుగా జరిగిన ప్రచారంలో రాజ్యసభ సభ్యులు మేడ రఘునాథ రెడ్డి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ వైసిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి రాయచోటి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మాజీ శాసనసభ్యులు రమేష్ రెడ్డి బద్వేల్ నియోజకవర్గానికి చెందిన వైసిపి నాయకులు జడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు ఎంపీటీసీలు ప్రచారంలో ప్రచారంలో పాల్గొన్నారు.. చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాలను అన్ని ప్రజలు గమనిస్తూ ఉన్నారని ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ జగనన్న పై ఉన్న అభిమానమే ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందుతారని ఆయన అన్నారు.

## ఈ నెల 15నుండి స్త్రీ శక్తి పథకం అమలుకు ఏర్పాట్లు చేస్తున్న కూటమి ప్రభుత్వం

### తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్



ఉయ్యూరు నియోజకవర్గం, (శుభోదయం న్యూస్): ఈరోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఉయ్యూరు పట్టణ పార్టీ అధ్యక్షులు జంపాన గుర్నాథరావు ఆధ్వర్యంలో ఉయ్యూరు మున్సిపాలిటీ పరిధిలో ఇరవయ్యవ మూడు మరియు నాల్గవ వార్డులలో మాజీ ఎమ్మెల్సీ ,తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులువై వి బి రాజేంద్ర ప్రసాద్ టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని,కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు సాధించిన ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ హామీలలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పథకాన్ని ఈ నెల 15నుండి అమలు కాబోతుందని ఈ పథకానికి స్త్రీ శక్తి అని పేరు పెట్టారని తెలిపారు,ఇందుకోసం మహిళలకు జీరో ఫేర్ టికెట్ జారీ చేస్తారని రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ మాజీ చైర్మన్లు జంపాన పూర్ణ చంద్రరావు , కుద్దుస్, చైర్మెన్ కూనపరెడ్డి వాసు, కౌన్సిలర్ తెనాలి పద్మ,తాబేటి మణి బాబు, శివాలయం చైర్మెన్ కుటుంబరావు, జంపన శ్రీనివాస్,సయ్యద్ అజ్మతుల్లా, బూరెల నరేష్, నజీర్,పైడియ్య,మీసాల అప్పలనాయుడు, లంకా అప్పల నాయుడు,నజీర్,భాగ్యరాజు,బాలకృష్ణ,శ్రీకాంత్,వడుపుకార్తీక్, మురాల అయ్యా, బాజాని ,గుర్నాధం,గణేష్,ప్రవీణ్ ,ఎం జె రవి,తిరుపతిరావు,దుర్గా ప్రసాద్,చింతయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆయావార్డుల కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## తక్షణమే జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు మంజూరు చేయాలి




గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్ట్ లకు తక్షణమే అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల కోర్కెల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాజశేఖర్ ఆధ్వర్యంలో జర్నలిస్టు మంగళవారం సాయంత్రం బాపులపాడు తహసిల్దార్ మురళీకృష్ణ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం కాలం పూర్తయినా జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కూటమి నాయకులు తక్షణం తమ హామీని నెరవేర్చా లని కోరారు. అక్రిడీటేషన్ కమిటీల్లో యూనియన్ ప్రతినిధులకు స్థానం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్ట్ హెల్త్ కార్డులను, ప్రమాద బీమా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని, పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా పింఛన్ ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, మలిశెట్టి సుబ్రమణ్యం, పల్లెపు అంకమ్మ బాబు, చలమలశెట్టి శ్రీనివాసరావు, ధరావత్ హరికృష్ణ, కొమ్మూరి పవన్, కాలి కిరణ్, నల్లగంచు రామకృష్ణ, కత్తుల రమేష్, దారావత్ రాజగోపాల్, నూకల శ్రీకాంత్, ఆకుల లక్ష్మీ శ్రీనివాస్, నేమాల శ్రీధర్, లంక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి యూత్ లీడర్ పిల్లా వాసు బాబు జన్మదిన వేడుకలు




పెనమలూరు,నియోజకవర్గం (శుభోదయం న్యూస్) : కృష్ణాజిల్లా, పెనమలూరు నియోజకవర్గం, తెలుగుదేశం పార్టీ పెనమలూరు యూత్ లీడర్ పిల్లా వాసు బాబు పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ అధ్యక్షులు వై వి బి. రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ వాసు బాబు టిడిపి పార్టీకి కరుడ కట్టిన వీర అభిమాని అని రాజకీయాలలో కూడా వాసు బాబుకి మంచి భవిష్యత్తు లో ఉండాలని, టీడీపీ పార్టీ విజయవంతంగా ముందు గా ఉండడానికి కారణం ఈ తరం యువకులు, రాజకీయం అంటే యువతకు మంచి అవగాహన ఉండటం అవసరమని మాట్లాడుతూ....ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న పిల్లా వాసు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ చైర్మన్ ఆరేపల్లి శివ సాయి, వెన్న నాని, సొంటి రాము, భాష, తాడిపత్రి నాగేంద్రబాబు, షేక్ ఖాసిం, కొలుసు శివాజీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, పిల్లా వాసు బాబు ఫ్రెండ్ సర్కిల్ పాల్గొన్నారు.

# పందిటి హరీష్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి టీజీ భరత్ జన్మదిన వేడుకలు

## పాల్గొన్న పువ్వాడి వెంకటేశ్వర్లు




పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు శ్రీ టీజీ భరత్ జన్మదినం సందర్భంగా పామూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, కనిగిరి నియోజకవర్గ టీడీపీ వాణిజ్య విభాగ అధ్యక్షులు పందిటి హరీష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పందిటి హరీష్ ఆధ్వర్యంలో



పామూరు పట్టణ టీడీపీ నాయకులు టీజీ భరత్ కి ప్రత్యేకంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పందిటి హరీష్ మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో "టీజీ భరత్ తన స్పష్టమైన దృష్టితో, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతతో పరిశ్రమల రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకెళ్తున్నారు. యువతకు ప్రేరణగా నిలుస్తూ, ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నారు." "టీజీ భరత్ కి ఆయురారోగ్యంతో కూడిన దీర్ఘాయుష్షు కలగాలని, ఆయన ఆశయాలు నెరవేరాలని, రాష్ట్ర ప్రజల కోసం మరిన్ని సేవలు అందించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో పామూరు మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, టీడీపీ పార్టీ నాయకులు, యువ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కదిరి బాబురావు ఉచిత భోజన వసతి గృహము




పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ 2 కళాశాలలో చదువుతున్న దాదాపు 100 నుండి 80 మంది విద్యార్థులకు మూడు సంవత్సరాల నుండి కనిగిరి మాజీ ఎమ్మెల్యే,కదిరి బాబురావు విద్యాసంస్థల వ్యవస్థాపకులు కదిరి బాబురావు గారి సహకారంతో ఉచితంగా భోజనం,మరియు వసతి గృహము కల్పించడం జరిగింది.

# రైతులకు శిక్షణ కార్యక్రమం



తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం వ్యవసాయ కార్యాలయం నందు ఆత్మ రైతులకు శిక్షాన కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఏడిఏ సనవుల్లా మాట్లాడుతూ మొక్కజన్న పంట గురించి మటాడుతు పంట సస్యేరక్షణ చర్యలు, ఎ రువుల యజమాన్యం గురించి తేలపదం జరిగింది. మొక్కజొన్న నందు కథేర పురుగు నివారణకు ఇమ్మామెక్టేన్బెంజాయిట్ ను 2. గ్రామ్స్ ను స్ప్రే చేయాలనీ సూచించారు. వ్యవసాయ శాఖ పథకాలు గురించి అన్నదాత సుఖి భవ, పిఎం కిసాన్, క్రాప్ బుకింగ్, వం టి కార్యక్రమములు ను రైతులకు తెలియజేయడం జరిగింది. పచ్చి రొట్ట ఎరువుల వలన ఉపయోగాలు, నానో యూరియా వాడకం గురించి తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భారతి, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గోనడం జరిగింది.

# కారు అదుపుతప్పి బోల్తా, ఇద్దరికి గాయాలు ఆసుపత్రిలో చేర్చిన వందేమాతరం ఉచిత అంబులెన్స్



తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలం బి టి క్రాస్ దగ్గర కార్ అదుపుతప్పి పల్టీలు కొట్టడంతో తలుపుల మండలంకి చెందిన రాఘవ, బాబ్జాన్ లకు తీవ్రగాయలైన విషయం వందేమాతరం టీమ్ దృష్టికి తీసుకొనిరావడంతో వందేమాతరం టీమ్ ఉచిత అంబులెన్సులో తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్లగా అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి రేఫర్ చేయడంతో కదిరికి తీసుకొని వెళ్లి చేర్పించడం జరిగింది.

# వరుణ్ సమక్షంలో కదిరి నియోజక వర్గం నుంచి జనసేన పార్టీలో చేరికలు



తనకల్లు, మండల్ రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి పార్టీ సిద్ధాంతాలు,ఆశయాలు నచ్చి ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు , అహుడా చైర్మన్ శ్రీ టి.సి వరుణ్ గారి సమక్షంలో కదిరి నియోజకవర్గం వర్గం ఇంచార్జ్ భైరవ ప్రసాద్ అధ్యక్షతన కదిరి పట్టణ వాస్తవ్యులు వ్యాపారవేత్త తుమ్మలరవి గారు మరియు వారి మిత్ర బృందం శంకర్ , శ్రీనివాసులు,లక్ష్మీ పతి,రాము మరియు ఎన్.పి కుంట మండలం గూటిబైలు గ్రామం నుంచి పెద్దయెత్తున మహిళలు జనసేన పార్టీలో చేరారు.వీరికి జిల్లా అధ్యక్షులు వరుణ్ ,ఉపాధ్యక్షులు అంకె ఈశ్వర్, నియోజక వర్గం ఇంచార్జ్ భైరవ ప్రసాద్ గారు, మార్కెట్ చైర్మన్ శ్రీమతి మేకల అనసూయమ్మ గారు , జిల్లా నాయకులు కుమ్మర నాగేంద్ర ,ఆవుకు విజయ కుమార్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలకడం జరిగింది. జిల్లా అధ్యక్షులు వరుణ్ గారు మాట్లాడుతూ "జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారికి కదిరి నియోజకవర్గం పట్ల ఒక ప్రత్యేకమైన అభిమానం ఉందని అందులో భాగంగానే 2018లో రాయలసీమ ప్రాంత కరువు యాత్రలో భాగంగా కదిరి నియోజక వర్గంలో మహిళలతో ఒక సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను తెలుకోవడం జరిగిందని అందులో భాగంగానే మార్కెట్ యార్డ్ చైర్మన్ గా శ్రీమతి మేకల అనసూయమ్మ గారికి పదవి లభించిందని తెలిజయేశారు. కదిరి నియోజకవర్గం ఇంచార్జ్ భైరవ ప్రసాద్ గారు మాట్లాడుతూ " కదిరి నియోజకవర్గంలో అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలను అనుసరిస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చెయ్యాలని పార్టీ బలోపేతం కోసం కృషి చేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అధినేత,నాయకులు అండగా ఉంటారని పవన్ కళ్యాణ్ గారు ఆశించిన విధంగా %చీణాా% కూటమి నాయకులను సమన్వయం చేసుకుంటూ నియోజక వర్గం అభివృద్ధికి,పార్టీ బలోపేతం కోసం కృషి చెయ్యాలని కోరారు.కదిరి నియోజకవర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా శ్రీమతి మేకల అనసూయమ్మ గారిని నియమించడంలో కృషి చేసిన జిల్లా అధ్యక్షులు శ్రీ %ు.జ% వరుణ్ గారికి కృతజ్ఞతలు తెలిజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల , నాయకులు బ్లూమూన్ శివ శంకర్, చిన్నప రెడ్డి , మేకల చెరువు చౌదరి,సోమశేఖర్, సాకే రవికుమార్ , అనుప్రసాద్ ,అన్నం జయవర్ధన్,అంజిబాబు, చెక్కా రమణ గొందిపల్లి దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లు పెట్టే విధానాన్ని రద్దు చేయాలి

## ఏపీ రైతు సంఘం మండల కమిటీ




తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): గత తొమ్మిది సంవత్సరాల నుండి బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు పేదలకు ఇబ్బందులు పెడుతున్నారు. కరెంటు మోటార్లకు స్మార్ట్ మీటర్లు అమర్చి రైతులు నెత్తిన పిడుగు పడేటట్లు వ్యవహరిస్తున్నారు బిజెపి ప్రభుత్వం అదేవిధంగా అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం కరెంటు బిల్లులు పెంచి సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు భారం మోపుతున్నారు. స్మార్ట్ మీటర్ల పేర్లతో రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. స్మార్ట్ మీటర్లు రైతులకు అవసరం లేదని ఎన్నికల ముందు ధర్నాలు రాస్తారోకలు చేయడం జరిగింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ పరిపాలన బాగాలేదని చంద్రబాబు గారు అదే బాటలు వ్యవహరిస్తున్నారు స్మార్ట్ మీటర్లు పెట్టే విధానాన్ని రద్దు చేయాలని అధిక చార్జీలను తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది కావున రైతులు కార్మికులు కలిసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం తనకల్లు మండల కమిటీరైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివన్న, రమణ , బాబ్జాన్, వీరనారాయణ, పారేష్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చీకటె...!

## రాత్రిపూట అవస్థలు పడుతున్న ప్రజలు గత వేసవి నుంచి ఇదే పరిస్థితి రాత్రి సమయంలో విద్యుత్ అధికారుల ఫోన్లు స్విచ్ ఆఫ్

నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, ఆగస్ట్ 05 (శుభోదయం న్యూస్) : చినుకు పడితే మండల కేంద్రం నల్లచెరువు అంధకారంతో అలుముకుంటోంది.తరచూ విద్యుత్కు అంతరాయం ఏర్పడుతోంది.దీంతో మండల కేంద్ర వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రాత్రి సమయాల్లో వర్షం పడితే చాలు మండల వాసులు మొత్తం ఇక జాగారం చేయాల్సిన పరిస్థితి నెలకొంటోంది. మండల కేంద్రంలోని ప్రజలను కరెంటు కష్టాలు వేసవి నుంచి వెంటాడుతున్నాయి.చిన్న చినుకు పడితే చాలు ఏదో ఒక సమస్య వచ్చి విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది.ఒకవైపు వర్షం మరోవైపు చీకటితో మండల కేంద్రం వాసులు సతమతమవుతున్నారు. రాత్రిపూట విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతూ ఉండటంతో విద్యుత్ అధికారులు సైతం మరమ్మతులు చేయలేక ఇబ్బందులు పడుతున్నారు. ఈదురు గాలులతో ప్రారంభమవుతున్న ఈ సమస్యను పరిష్కరించడంలో విద్యుత్ అధికారులు విఫలమవుతున్నారని మండలవాసులు చర్చించుకుంటున్నారు.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మండల ప్రజల పాలిట శాపంగా మారుతోంది. కొన్నిచోట్ల లూజ్ లైన్లు చెట్ల కొమ్మలతో విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతోంది.వర్షం కారణంగా రాత్రిపూట విద్యుత్కు అంతరాయం ఏర్పడిన ప్రతిరోజు టార్చ్ లైట్ పట్టుకొని విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంభాల వెంట తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.వర్షంలో మూడు నాలుగు గంటలకు శ్రమిస్తే కానీ విద్యుత్ అంతరాయానికి కారణాలు తెలియని పరిస్థితి.సోమవారం రాత్రి 8 గంటలకు ఆగిపోయిన విద్యుత్ సరఫరా మంగళవారం తెల్లవారుజామున 2 గంటల వరకు రాకపోవడంతో మండల ప్రజల కష్టాలు అన్ని ఇన్ని కావు.ఒకవైపు వర్షం మరోవైపు,దోమలు,మరోవైపు ఉక్క పోత దీంతో పిల్లలు,వృద్ధులు నిద్రించడానికి పడిన పాట్లు వర్ణనాతీతం.ఈ క్రమంలో విద్యుత్తు సరఫరా ఎప్పుడు వస్తుందని విద్యుత్ అధికారులకు ఫోన్ చేసిన ఉన్నతాధికారులు సైతం స్విచ్ ఆఫ్ లు కావడంతో మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.అంతే కాకుండా గత వేసవిలో గంటకి ఐదు ఆరుసార్లు వచ్చి పోతుండడంతో దుకాణాలలో ఇళ్లల్లో ఎలక్ట్రానిక్స్ వస్తువుల సైతం పాడైపోయిన సంఘటనలు కూడా లేకపోలేదు. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్కు అంతరాయం లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

# తెల్లగుంటపై దాడిని ఖండించిన దళిత సంఘాలు



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలు మండలంలోని తెల్లగుంట దళితకాలనీపై అదేమండలానికి చెందినసిద్ధనపాలెంగ్రామస్తులు ఒకప్రేమవ్యవహారమైదాడికి పాల్పడినసంఘటనచోటు చేసుకుంది. ఈవిషయమైపోలీస్ స్టేషన్లోఫిర్యాదుచేసినప్పటికీ ఇంతవరకుచర్యలుతీసుకోక పోవడంపైమంగళవారందళిత సంఘాలుఆందోళనచేపట్టాయి. ఎంతప్రేమవ్యవహారం అయినప్పటికీఒకదళితకాలనీపై సామూహికంగా, విచక్షణారహితంగామహిళలపై జరిపినదాడిని,దళితసంఘాలు ఖండించాయి. ఈసంఘటనపై పోలీసులుతక్షణంస్పందించి అవసరమైనచర్యలుతీసుకుని బాధితకుటుంబాలకున్యాయంజరిగేలాచూడాలని వారువిజ్ఞప్తిచేశారు.

# నిత్య పూజ స్వామి ప్రసాదం లడ్డు వేలం పాట




సిద్ధవటం, మండలం విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని లంకమల్ల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజ స్వామి ఆలయ లడ్డూ వేలం పాటను సిద్ధవటం రంగనాయక ఆలయంలో మంగళవారం దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా వేలం పాటలో సిద్ధపటం జ్యోతి గ్రామాలకు సంబంధించిన భక్తులు వేలంపాటలో పాల్గొని పాట పోటాపోటీగా తాత్కాలిక షాపుల కోసం గత సంవత్సరము 1,28 వేలకు పాట నిర్వహించగా ఈ ఎడారి ఒక్క లక్ష 43 వేల రూపాయలకు ఎగువపేటకు చెందిన విజయభాస్కర్ ( కన్న ) వేలంపాటలో పాట హెచ్చారుడుగా దక్కించుకున్నాడు ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది చంద్ర మాజీ ఆలయ చైర్మన్ బండి మునిరెడ్డి ప్రస్తుత ఆలయ చైర్మన్ సుబ్బారెడ్డి.శనివారపు మోహన్ రెడ్డి. మరికొందరు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన కుప్పాల



సిద్ధవటం మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మాత్యులు, నారా లోకేష్ ఆదేశాల మేరకు సిద్ధవటం మండలం పేరయ్యగారి పల్లెలో చాపాటి నాగమ్మకు రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఇటీవల చాపాటి వెంకట సుబ్బారెడ్డి అనారోగ్యంతో హాస్పిటల్లో చేరారు కానీ దురదృష్టవశాత్తు ఆయన మరణించడం జరిగింది. ఆయన వైద్యం కోసం అయిన ఖర్చులు, బిల్లులు సీ.యం సహాయ నిధికి పంపించగా మంగళవారం 61572 రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నేకనాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లె సుబ్బరాయుడు, దూది రమణయ్య, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యపూజ స్వామి కోనకు బస్సు సౌకర్యం కల్పించండి

## ఆలయ మాజీ చైర్మన్ బండి మునిరెడ్డి




సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నిత్య పూజయ్య స్వామి కోనకు బస్సు సౌకర్యం కల్పించాలని నిత్య పూజయ్య స్వామి కోన ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బండి మునిరెడ్డి దేవాదాయ శాఖ అధికారులను కోరారు.మంగళవారం సిద్ధవటంలోని శ్రీ రంగనాధస్వామి ఆలయంలో తలనీలాల ప్రోగు హక్కు కొరకు బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన మునిరెడ్డి మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ నిత్యపూజ స్వామి కోనకు భక్తులు జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని తెలిపారు. భక్తులు కోనకు వెళ్ళడానికి ఆర్టీసీ బస్సు లేక పోవడంతో ప్రయివేట్ వాహనాల్లో వెళ్లాల్సి వస్తోందని వారు అధిక చార్జీలు వసూలు చేసి భక్తుల నడ్డి విరుస్తున్నారని తెలిపారు.దేవాదాయ అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా ఆలయ ఇన్చార్జ్ ఈవో శ్రీధర్ స్పందించి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# బిసిల అభ్యున్నతే టిడిపి లక్ష్యం డా.యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



**శ్రీకాళహస్తి రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు చేతుల మీదుగా పురుడు పోసుకున్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి సామాజికంగా, ఆర్థికంగా మరియు రాజకీయంగా సాధికారత సాధించిన బిసిల అభ్యున్నతే టిడిపి లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు.గీత కులాల ఆర్థిక ప్రగతి లక్ష్యంగా వారికి మద్యం షాపుల్లో రిజర్వేషన్ ఇస్తామన్న హామీని నిలబెట్టుకుంటూ... రాష్ట్రంలోని యాత, గౌడ్, ఈడిగ, గౌడ,గామల్ల,కలాలీ,గౌండ్ల,శ్రీశయన,శెగిడి, శెట్టిబలిజ కులాలకు మొత్తం 335 మద్యం దుకాణాలను (10 శాతం) కేటాయించింది కూటమి ప్రభుత్వం. ఇప్పుడు బార్లలో కూడా 10 శాతం కేటాయించేందుకు నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం అని హర్షం వ్యక్తం చేశారు.చంద్రబాబు గారు, లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 7వ తేదీ నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయనున్నారని, ఈ పథకంలో చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, పవర్లూమ్ మగ్గాలకు 500 యూనిట్లు విద్యుత్ ఉచితం అని తెలిపారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎన్ని కష్టాల్లో ఉన్నా, ఆ కష్టాలు తన వరకే పరిమితం అని, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండేలా చూడటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని చంద్రబాబు నాయుడు గారు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.ఆర్థిక కష్టాలు ప్రజల దరి చేరకుండా చూసుకునే బాధ్యత తమది అని, అన్నదాత సుఖీభవ, దీపం, తల్లికి వందనం, అన్న క్యాంటీన్, పెన్షన్ల పెంపు, మత్స్యకారుల సేవలో.. ఇలా అనేక సంక్షేమ పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ప్రజల చేత మన్నలను పొందుతోందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, 52 బూత్ కన్వీనర్ గాజుల భగత్, తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్, మణి, సంజాకుల మురళీకృష్ణ, కృష్ణమూర్తి, మురళీ నాయుడు, సులేమాన్, శివ, చంద్రమౌళి, సిరాజ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.**

# ప్రవచనాలకు అనుమతి లేదా పరమేశా!!
## అంజూరు తారక శ్రీనివాసులు



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): పుణ్యక్షేత్రమైన దక్షిణ కైలాస క్షేత్రంలో నిత్యం ఆధ్యాత్మిక ప్రవచనాలతో ధార్మిక ప్రసంగాలతో ముక్తి మార్గాన్ని సూచించాల్సిన చోట ఆధ్యాత్మిక ప్రవచనాలకు శ్రీకాళహస్తి దేవస్థానం అనుమతులు ఇవ్వకపోవడం అత్యంత శోచనీయమని దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు అన్నారు. నిత్యం భక్త జనాన్ని ఆధ్యాత్మిక చింతనలో మోక్ష మార్గం పొందే విధంగా భగవద్గీత, రామాయణం, భాగవతం, శివపురాణం వంటి ఇతిహాసాలు శ్రావణం ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం తీసుకొచ్చేందుకు శుక బ్రహ్మ ఆశ్రమం ఆధ్వర్యంలో ఏళ్ల తరబడి ఆధ్యాత్మిక ప్రవచనాలు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం సుఖ బ్రహ్మ ఆశ్రమం ఆధ్వర్యంలో చాతుర్మాస వ్రత ప్రవచనాలకు స్థానిక ముత్యాలమ్మ గుడి కళ్యాణ మండపంలో అనుమతులు ఇవ్వకపోవడం సరికాదన్నారు. గతంలో వరదరాజుల స్వామి ఆలయ ప్రాంగణంలో గీతా మహా యజ్ఞం, ఆధ్యాత్మిక ప్రవచనాలు జరిగేవని దేవస్థానం ఆధ్వర్యంలోనే నిర్వహించే వారిని గుర్తు చేశారు. వరదరాజుల స్వామి ఆలయ నిర్మాణం దృష్ట్యా గతంలో తాము దేవస్థానం చైర్మన్గా ప్రవచనాలకు ముత్యాలమ్మ గుడి కళ్యాణ మండపంలో అనుమతించి ఆధ్యాత్మిక ప్రసంగాలు భక్తులు వినే విధంగా చేశామన్నారు. దేవస్థానం ఆధ్వర్యంలోనే ప్రవచనాలకు అవసరమైన సదుపాయాలు కల్పించామని, ప్రసాదాల వితరణ కూడా చేసినట్లు గుర్తు చేశారు. సమాజాన్ని ఆధ్యాత్మిక చింతన వైపు నడిపించాల్సిన గురుత్రా బాధ్యత దేవస్థానాలు పై ఉందనేది శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారులు గుర్తించాలన్నారు. హిందూ ధార్మిక ప్రచారాన్ని విస్తృతం చేస్తూ ఆధ్యాత్మిక ప్రవచనాలకు ఎల్లవేళలా ప్రోత్సహించేలా చేయాల్సిన శ్రీకాళహస్తి దేవస్థానమే అనుమతులు లేదు అనడం అర్ధరహితమన్నారు. శ్రీ కాళహస్తి ఆలయ ఈవో బాపిరెడ్డి కి కింద స్థాయి అధికారులు ఎలాంటి సమాచారమిచ్చారో సరిచూసుకొని గతంలో తమ ట్రస్ట్ బోర్డు దేవస్థానం ఆధ్వర్యంలోనే ఆధ్యాత్మిక ప్రవచనాలు జరిగేలా సహకారం అందించాలన్న చేసిన తీర్మానాన్ని గుర్తించి, ప్రవచనాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. పుణ్యభూమి శ్రీకాళహస్తిలో ఆధ్యాత్మిక చింతనతో దైవ మార్గంలో సాగేలా జ్ఞాన చైతన్యాన్ని కలిగించే బాధ్యత దేవస్థానం పై ఉందని గుర్తించి ఆధ్యాత్మిక ప్రవచనాలు చేసే వారిని ప్రోత్సహించి తగు సౌకర్యాలు కల్పన చేయాలన్నారు.

# జర్నలిస్టులందరికీ నూతన అక్రిడేషన్లు వెంటనే ఇవ్వాలి



జీలుగుమిల్లి, శుభోదయం న్యూస్: వర్కింగ్ జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు, నూతన అక్రిడేషన్లు, ఇంటి స్థలాలు మంజూరు చేసి సంక్షేమ పథకాలను అందించాలని వర్కింగ్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు. మంగళవారం ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులు జీలుగుమిల్లిలోని తహసిల్దార్ ఉదయ్ కుమార్ కు మెమరాండం అందించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజే జిల్లా నాయకులు కోల రాము మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. ఏజెన్సీలో ఉన్న జర్నలిస్టుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని వారికి ప్రత్యేక ప్రాతిపదికన గుర్తించి ఇంటి స్థలం, చెల్లింపులు లేని కుటుంబ సభ్యులు మొత్తానికి హెల్త్ ఇన్సూరెన్స్ చేయాలని కోరారు. ఉన్నత విద్య కొరకు వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ కార్పొరేట్ పాఠశాలలో కళాశాలలో ఉచిత విద్యను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మద్దిశెట్టి ఏసుబాబు, పాముల వరప్రసాద్, బొంతు రామకృష్ణ, బొంతు వెంకట రామారావు, కడిమి సాయి, నక్క రవి, బొలగాని సత్యనారాయణ, బొంతు రాంబాబు, క్రొవిడి ప్రసాద్, చేపల లక్ష్మణ్, నల్లమోతుల లక్ష్మయ్య, సోదెం పోసిరావు, కూరకుల రామాంజనేయులు,దారా మనోజ్, బట్టు సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి

ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్

జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యం.రాజా



పల్నాడు జిల్లా, శుభోదయం న్యూస్: పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏపీఐజెఎ రాష్ట్ర అధ్యక్షులు యం.రాజా మాట్లాడుతూ వారపత్రిక, మాసపత్రిక,దినపత్రిక, డిజిటల్ మీడియా, యూట్యూబ్ న్యూస్ ఛానల్స్, వారికి కూడా అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు, రైల్వే పాసులు బస్ పాసులు, మంజూరు చేయాలని అదేవిధంగా జర్నలిస్టు రక్షణ కొరకు ప్రత్యేక చట్టాలు అమలుపరచాలని, జర్నలిస్టు భీమా పథకం ద్వారా 50 లక్షలు వరకు ఎక్స్గ్రేషియా ఇచ్చేటట్లు, విశ్రాంతి జర్నలిస్టుకు 20వేల రూపాయల గౌరవ వేతనం ప్రకటించాలని, ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యం.రాజా డిమాండ్ చేశారు.

# గ్రామలు అభివృద్ధి చెందాలంటే స్థానిక ఎన్నికల్లో

### యువతకు పెద్ద ఎత్తున అవకాశం ఇవ్వాలి

### కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముంజ ప్రకాష్ గౌడ్. బోయిని వంశీకృష్ణ

/ చిగురుమామిడి :-కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పరిధిలో ఉన్న 17 గ్రామపంచాయతీలు 12 ( రెవెన్యూ స్థానాలు ) ఎంపీటీసీ స్థానాలకు మరియు జెడ్పిటిసి స్థానానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు పెద్దపీఠం వేయాలని పోటీకి అవకాశం కల్పించాలని, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముంజ ప్రకాష్ గౌడ్(ముదిమానిక్యం) బోయిని వంశీకృష్ణ (నవాబుపేట్) ఒక ప్రకటనలో వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పది కాలాలపాటు ప్రజాసేయస్సుకు, పని చేయాలంటే గ్రామాలలో యువతి యువకులకు అవకాశం ఇవ్వాలని కోరారు. యువత హస్తం పార్టీలో బలోపేతంగా ఉన్నట్టు మరో పార్టీలో లేదని కోరారు. హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలో యువతి యువకులకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి పోటీకి అవకాశం కల్పించాలని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి అభివృద్ధి సారథ్యంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా మండలం లోని అధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని వ్యక్తం చేశారు. చిగురుమామిడి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో బలంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను యువతకు అవకాశం ఇవ్వాలని కోరారు. గత పాలకులు మాదిరిగా అనుభవాలు తెలియని నాయకులు అధికారంలోకి వస్తే గ్రామాలలో అభివృద్ధి జరగదని, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న మాదిరిగా తయారవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకత్వంలో ఈ విషయాలన్నిటిని రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ నాయకుల, మండల నాయకులు, గమనించి యువతకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి పోటీకి అవకాశం కల్పించాలని కోరారు. పార్టీ పెద్దల మార్గదర్శనంలో, యువతకు ఉత్సాహంగా పనిచేసే అవకాశాన్ని కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు.


# మాచర్లలో కదం తొక్కిన కలం కార్మికులు..
# జర్నలిస్టుల డిమాండ్స్ తో
# మాచర్ల పురవీధులలో హోరెత్తిన నినాదాలు..

### పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు..



మాచర్లనియోజకవర్గం ఇంచార్జి, వేల్పుల చిన్న గురవయ్య, (శుభోదయం న్యూస్): మాచర్లలో కలం కార్మికులు కదం తొక్కారు. జర్నలిస్టులకు సంబంధించిన తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని కోరుతూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున చేసిన నినాదాలతో పట్టణ పురవీధులు మారుమ్రోగాయి. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు జర్నలిస్టుల డిమాండ్స్ డే మాచర్ల పట్టణంలో మంగళవారం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ రోడ్డులోని కేబుల్ కార్యాలయం వద్ద నుండి పార్క్ సెంటర్ మీదుగా ప్లకార్డులు,



యూనియన్ జెండాలు చేతబూని తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి డిప్యూటీ తహశీల్దార్ బత్తుల వాణికి పలు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు యూనియన్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని హెల్త్ కార్డు, ప్రమాద బీమా వంటి సౌకర్యాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వం వచ్చినా జర్నలిస్టులకు అన్యాయమే జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. నాయకుడుంటే సేవచేయుంచుకునేవాడుకాడు సేవ చేసేవాడు అని నిరూపించిన నిస్వార్థ కలం శ్రామికుడు మాగులూరి రాంబాబు. జర్నలిస్ట్ డిమేండ్స్ డే సందర్భంగా అయన అర్ధ రాత్రి వరకు ప్ల కార్డులు తయయారుచేసి కార్యక్రమనికి అందచేసి విలేకరుల మన్ననలు, ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమానికి అమ్ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమెల రూబెన్, డిబిఎస్-ఎస్ వ్యవస్థాపకులు కుక్కమూడి ప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు మాచర్ల రూబెన్, కందుకూరి మధు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి,ఐజెయూ సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావు, ఏపియూడబ్ల్యూజే పల్నాడు జిల్లా కోశాధికారి గుట్లపల్లి వెంకటప్పయ్య, జిల్లా సెక్రెటరీ మాగులూరి రాంబాబు,జిల్లా కమిటీ సభ్యులు పఠాన్ జాన్ ఖాన్, పులుసు శ్రీనివాస రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి, సామ్నా రాష్ట్ర కోశాధికారి విద్యాధరణి నరసరాజు, బాహాటం శేషగిరి రాజు,సీనియర్ జర్నలిస్టులు ఎమ్మెస్ నాగేశ్వరావు, బాలబోయిన పాపారావు, పల్నాడు జానీ, తుమ్మేపల్లి సాంబశివరావు ఉప్పుతోళ్ల రమేష్,వేల్పుల యేసుదాసు, ఓరుగంటి చెన్నకేశవరావు, టీవీ9 ఖాసీం, పాటిబండ్ల కేశవ, పావులూరి సతీష్, నంద్యాల చెన్నారెడ్డి,ఎల్ సంతోష్, కరిముల్లా, ఇమామ్,ఉదయ్ కిరణ్,అక్బర్, చిన్నా నాయక్, బొడ్డు శ్రీనివాసరావు, బూతుకూరి చంద్రారెడ్డి, ఉప్పు ప్రసాదు,ఇల్లూరి పుల్లారెడ్డి, రాచమంటి ఆదివిష్ణు యాదవ్, బచ్చు రాజ్ కుమార్,బంక నాగేశ్వరరావు, మేడారం బ్రహ్మాచారి, ముక్కంటి, కాశిబోయిన శివశంకర్, ఐఎన్ బి జాని భాష,కోవూరి శ్రీనివాసరావు, షేక్ జానీభాష, కోటయోహాన్, పాగళ్ల పూర్ణచంద్రరావు, చంద్రశేఖర్, తవిటి శ్రీకాంత్, పేర్ల వెంకటేశ్వర్లు, మాచర్ల రత్నం, మాచర్ల రాజరత్నం, పుణ్యమూర్తి వెంకటేశ్వర్లు యాదవ్, బీర్నేడి శ్రీనివాసరావు, యువతరం రవికుమార్, ప్రజారక్ష రవికుమార్, పగిడిపల్లి విజయ్ బుట్టి అక్కయ్య, మల్లికార్జున్, బి.హనుమంత రావు,కొరటా రాంబాబు, రెంటచింతల శ్రీనివాసమూర్తి, తుమ్మా రాజారెడ్డి, కారంపూడి అల్లి కరుణాకర్,పత్రి సురేష్,బిట్ర రామకృష్ణ,శివ, ఏసుబాబు, పోలేపల్లి ఆనంద్, కంభంపాటి ప్రేమ్ కుమార్, పాశం వెంకటేశ్వర్లు, సుభాని,భాష తదితరులు పాల్గొన్నారు.



# రేపల్లె-గుంటూరు-
# రేపల్లె మధ్య పాక్షికంగా రైళ్లు పునరుద్ధరించాలి

:చుండూరు-తెనాలి-పెదవడ్లపూడి మధ్య నాన్ఇంటర్లాకింగ్ పనుల కారణంగా,రేపల్లె-తెనాలి-గుంటూరు-రేపల్లె మధ్య, ఈ నెల 8వ తేదీ నుండి 25వ తేదీ వరకు, కొన్ని రైళ్ళను పూర్తిగాను/పాక్షికంగాను రద్దు చే యుచున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించినారు.ఇందువలన రేపల్లె పరిసర ప్రాంతాల మరియు పట్టణమునకు చెందిన వేలాది మంది ఉద్యోగస్థు లు, విద్యార్థులు, దినసరి వేతనముల మీద ఆధారపడిన వారు, ప్రతిరోజూ రేపల్లె నుండి గుంటూరు మధ్యగల వివిధ ప్రాంతములకు వెళ్లి, రాత్రికి రేపల్లెకు తిరిగి వచ్చే అవకాశం ఉండదు. ఇందువలన వీరి మీద ఆధారపడియున్న కుటుంబములు కూడా, ఆర్థికంగా, విద్యాపరంగా, ఉద్యోగ పరంగా చాలా నష్టపోతారు. కావున సహృదయలైన మీరు, పై విషములను పరిగణలోనికి తీసుకొని, కనీసము ఈనెల 8వ తేదీ నుండి 25వ తేదీ వరకు, గుంటూరు నుండి ఉదయం గం.4. 10 లకు రేపల్లెకు, రేపల్లె నుండి ఉదయం గం. 7.10 లకు గుంటూరు వరకు, సాయంత్రం గం. 7:45 లకు గుంటూరు నుండి రేపల్లెకు, రాత్రి గం.10 లకు రేపల్లె నుండి గుంటూరు వరకు నడుపుటకు తగిన చర్యలు తీసుకొనవలసినదిగా, స్థానిక రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ అనగాని సత్యప్రసాదగారిని, బాపట్ల ఎం పి టి. కృష్ణప్రసాద్ న, సౌత్ సెంట్రల్ రైల్వే మేనేజర్ , సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ మేనేజర్ గుంటూరు,వారిని కోరటమైనది.

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

### ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి కుతుబ్

అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం. డి కుతుబ్, సిపిఐ గ్రామ కార్యదర్శి అంజి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అమరచింత మండలం కొంకన్వాని పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు నోచుకోని నిరుపేదలను కలిశారు. నర్వ లక్ష్మి, దేవరపల్లి జయమ్మ, లక్ష్మీ, మహేశ్వరి, కుర్వ రాములమ్మ నివాసముంటున్న పూరి గుడిసెలను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఎంతో ఆశతో తమ గుడిసెలను సైతం కూల్చి వేసుకున్నామని బాధితులు నాయకులతో వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పి తీరా ఇవ్వకుండా వారికి అన్యాయం చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఇండ్లు లేని వాళ్ళు స్వయంగా పరిశీలించి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అమరచింత ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల ముందు ఆందోళన చేపడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వెంకట్ రెడ్డి, అంకె రాజు, శ్రీను, కురుమన్న, గొల్ల రాజు పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణపై దృష్టి సారించండి

### మంత్రి అనగాని సత్యపసాద్

నియోజకవర్గంలో పెరుగుతున్న విష జ్వరాలు, డెంగ్యూ కేసుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ హెచ్చరించారు. నగరం మండలంలో డెంగ్యూ కేసులు పెరుగుతుండటంతో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రభుత్వ వైద్యులు, ఆరోగ్య సిబ్బంది జాగ్రత్త చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నగరం మండలంలో జ్వరాలతో బాధపడుతున్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండలంలో ఫీవర్ సర్వే చేయించాలని అధికారులకు సూచించారు. వైద్యాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. జ్వరంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి విధిగా రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేయాలన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ప్రత్యేక డెంగ్యూ వార్డులు ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. జ్వర పీడితులకు రక్త పరీక్షలు నిర్వహించేందుకు తగిన సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులంతా గ్రామాలలో పారిశుధ్యం పై దృష్టి సారించి మలేరియా, డెంగ్యూ, విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. జ్వర పీడితులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించాలన్నారు. ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు ఇంటింటికి వెళ్లి జ్వర పీడితులను గుర్తించి వారికి వైద్య సాయం అందేలా ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలన్న. ప్రజలు తమ నివాస ప్రాంతాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్త పడాలన్నారు. నీటిని నిల్వచేసే డ్రమ్ములు, ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటేనే జ్వరాల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు.

# ఏ.పీ. మెప్మా మిషన్ డైరెక్టర్ ని కలిసిన షేక్. కాలేషా..

:ఈరోజు విజయవాడ తాడేపల్లి లోని ఆంధ్ర ప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రధాన కార్యాలయంలో (మెప్మా) మిషన్ డైరెక్టర్ శ్రీయుత. తేజ్ భరత్ ఐ.ఏ.ఎస్. గారిని కలిసిఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల మెప్మా కార్యాలయాలలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు ఉద్యోగ నియామకాల లలో దివ్యాంగుల రిజర్వేషన్ అమలుపరచాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా..వివరాలలోకి వెళితే. ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా పలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు ఉపాధి పొందుటకు బ్యాంకు లింకేజీ రుణాలను అందజేసి వారి జీవనోపాధికి తోడ్పాటు అందిస్తుంది ఇది కొంతమంది అధికారులు మహిళ స్వయం సహాయక సంఘాల గ్రూపులకు మాత్రమే పరిమితం చేసి దివ్యాంగుల పట్ల చులకన భావంతో దివ్యాంగుల హక్కులను మరియు వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మెప్మా ద్వారా అందించే రుణాలను మరియు పలు పథకాలను అందకుండా చేస్తున్నారు. ఉదాహరణకు బాపట్ల మరియు ప్రకాశం జిల్లాలలో ఇది అమలవుతుంది గతంలో ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకొని వచ్చాము ప్రస్తుతం ఉన్న బాపట్ల, ప్రకాశం జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ పి. శ్రీహరి దివ్యాంగులకు మెప్మా ద్వారా అందే పలు పథకాలను అంత కుండా జాప్యం చేస్తూ బోగస్ దివ్యాంగుల గ్రూపులను ఆన్లైన్ ఎక్కించి ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారు పలుమార్లు దివ్యాంగులకు ఎన్ని గ్రూపులు ప్రస్తుతం ఉన్నాయి వాటిలో ఎన్ని గ్రూపులకు బ్యాంకు రుణాలు అందించారు ఎన్ని గ్రూపులు పనిచేయడం లేదు విచారించి చర్యలు తీసుకోమని కోరగా సుమారు 6 నెలల నుండి కార్యాలయం చుట్టూ దివ్యాంగులను తిప్పించుకుంటూ ఒక్కటంటే ఒక్క గ్రూపు కూడా ఏర్పాటు చేయకుండా పరిపాలన మొత్తం మహిళా స్వయం సహాయక సంఘాల గ్రూపులకే పరిమితం చేసి దివ్యాంగులను పట్టించుకోవడం లేదు ప్రస్తుత పి.డి. వచ్చిన తరువాత నిత్యం మెప్మా పరువు ప్రతిష్టలు దెబ్బతింటున్నాయి పలు దినపత్రికలలో రోజు బోగస్ గ్రూపుల కథనాలు వెల్లువెత్తుతున్న చర్యలు తీసుకోకపోగా దొంగ గ్రూపులకు అండగా నిలబడుతున్నారు చెప్పుకుంటూ పోతే బాపట్ల, ప్రకాశం జిల్లాలలో మెప్మా పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతుంది ఇప్పటికైనా తమరు విచారించి కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింటుందని తెలియజేసుకుంటూ దివ్యాంగులకు మెప్మా సంక్షేమ పథకాలలో 5% రిజర్వేషన్ అమలుపరచాలని అలాగే త్వరలో భర్తీ చేయబోయే ఉద్యోగ నియామకాలలలో రిజర్వేషన్ పాటించాలని కోరడం జరిగింది. ధూపాటి. రమణయ్య, బత్తుల సాయి కుమార్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు..

# 9 మంది పేకాట రాయుళ్ల అరెస్టు

:అడవులదీవి పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో ప్రజ్ఞ గ్రామంలో పొలాల్లో పంపు చెట్టు దగ్గర లో పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను పట్టుకున్న అడవులు దీవి ఎస్ఐ బాబురావు మరియు వారి సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నాముఈ సందర్భంగా ఎస్ఐ బాబురావు మాట్లాడుతూ వచ్చిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడి చేయగా తొమ్మిది మంది పేకాట రైళ్ల ను అదుపులో తీసుకున్నట్లు వీరిపై కేసు నమోదు చేసిన తెలియజేశారు వీరి వద్ద వున్న 3170 రూపాయలను సీజ్ చేయడం జరిగిందన్నారు ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పని ఆయన హెచ్చరించారు

# కిట్స్ వరంగల్ లో బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం స్టూడెంట్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్

ఆగస్టు 6న కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, వరంగల్ కిట్స్డబ్ల్యు ఆధ్వర్యం లో 2025-26 విద్యాసంవత్సరానికి బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం స్టూడెంట్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ యస్ ఓపిను కిట్స్ వరంగల్ క్యాంపస్లోని ఆడిటోరియం, సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్, న్యూ సెమినార్ హాల్, సివిల్ సెమినార్ హాల్ మరియు మెకానికల్ సెమినార్ హాల్ వంటి ఐదు వేదికలపై 2025 ఆగస్టు 6న బుధవారం నిర్వహించబడుతుంది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు అలాగే కొత్తగా చేరిన బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు తమ తల్లిదండ్రులతో బుధవారం హాజరుకావాలని కోరారు. అన్ని విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు మరియు ప్రయోగశాలలను పరిచయం చేస్తారు అలంనాక్ ఫర్ ఎవై 2025-26 షెడ్యూల్ పేరుతో విద్యా సంవత్సర ప్రణాళిక అందించబడుతుంది.బిటెక్ మొదటి సంవత్సరం తరగతులకు 2025 ఆగస్టు 7 నుండి స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్ యస్ ఐపితో పాటు ప్రారంభమవుతుంది ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం,ఫార్మర్ రాజ్య సభ ఎం.పి. కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీకాంత రావు,కోశాధికారిపి.నారాయణరెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ, వి.సతీష్ కుమార్, ఇతర మేనేజ్మెంట్ సభ్యులు, హాజరవుతారు.వారు బిటెక్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ స్థాయిలో నాలుగు బంగారు పతకాలు సాధించిన భద్రాద్రి కొత్తగూడెంజిల్లా వాసి వి మల్లేష్





కేరళలో ఆగస్టు 2 నుంచి ఆగస్టు 7 వరకు జరిగిన జాతీయస్థాయి మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో 105 కేజీల విభాగంలో స్క్వాట్స్ విభాగంలో 115 కేజీల బరువెత్తి బంగారు పతకము, బెంచ్ ప్రెస్ విభాగంలో 77.5 కేజీల బరువెత్తి బంగారు పతకము, డెడ్ లిఫ్ట్ విభాగంలో 135 కేజీల బరువెత్తి బంగారు పతకము, టోటల్గా ఈ మూడు మొత్తం కలిపి 327.5 కేజీల బరువెత్తి మరో బంగారు పతకం సాధించి ఈ తెలంగాణ రాష్ట్రానికి నాలుగు బంగారు పథకాలు అందించడం జరిగింది. గతంలో కూడా మల్లేష్ పలుమార్లు ఎన్నో జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని ఎన్నో పతకాలు ను ఈ తెలంగాణ రాష్ట్రానికి సాధించడం జరిగింది. ఈ గెలుపొందిన క్రీడాకారున్ని తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జోసఫ్ భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి, జిల్లా అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకట కృష్ణాజి మరో జాతీయస్థాయి క్రీడాకారుడు డివి శంకర్రావు, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పలువు రాజకీయ నాయకులు, క్రీడాకారులు అందరూ అభినందించడం జరిగింది.

## క్వీన్ మేరీ గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్లో ఎస్ ఎస్ సి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన అక్షయను అభినందిస్తూ, పది వేలు అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



: దక్షిణ నియోజకవర్గంలో క్వీన్ మేరీ గర్ల్స్ హైస్కూల్లో ఎస్ ఎస్ సి ఫలితాల్లో అత్యధిక మార్కులు (577/600) సాధించడంతోపాటు శ్రీకాకుళం ఐఐటి లో సీట్ సాధించిన వి .అక్షయ కు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అభినందిస్తూ పదివేల రూపాయలను స్థానిక హెడ్మాస్టర్ వర్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కి అక్షయ తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు . విద్యకు అత్యున్నతమైన స్థానాన్ని ఇవ్వడంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముందుంటారని తన ఎస్ .వి .కే కళాశాల ద్వారా అనేక మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యాభ్యాసాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ కి ధన్యవాదములు తెలియజేశారు.

## అవసరమైన ఎరువులు సబ్సిడీపై అందించాలి

-వైయస్సార్సీపి డిమాండ్ -జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, ఆగస్టు 5రైతుకు అవసరమైన ఎరువులను ఎటువంటి ఇబ్బంది లేకుండా సకాలంలోనే సబ్సిడీపై అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తూ అరకు ఎమ్మెల్యే రేఘం మాత్యలింగం , జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర , రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి , అరకు మాజీ ఎంపీ గోడ్డేటి మాధవి , పాడేరు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మరియు రైతు కమిటీ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్ళి అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. అనంతరం మీడియాతో మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ.. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా రైతుల నష్టపోతుంటారుని, పంట పండించిన దగ్గర నుంచి అమ్ముకునే వరకు జగనన్న ఒక విధానాన్ని అమలు చేస్తే దాన్ని చంద్రబాబు కూటమి ప్రభుత్వం విధ్వంసం చేసిందన్నారు. రైతులు బాధల్లో ఉన్నారని, సరైన సమయంలో ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతు పరిస్థితిని ఈ ప్రభుత్వం దిగజార్చుతోందని, రైతు ఉసురు పోసుకుంటుందన్నారు. భూమికి రైతుకు ఉన్న అవినాభావ సంబంధాన్ని తెంపేస్తుందన్నారు. ఏ సీఎం అయినా బీడు భూములను సాగు భూములుగా మార్చే పరిస్థితి తీసుకొచ్చారని, కానీ చంద్రబాబు నాయుడు మాత్రం సాగు భూములను బీడు భూములుగా మార్చే పరిస్థితి తీసుకొస్తున్నారన్నారు. జగన్ పిలుపు ఇవ్వకపోతే ఏ పంటకు గిట్టుబాటు ధర ఇచ్చే పరిస్థితి లేదని, ప్రతిపక్షం లేకపోతే పట్టించుకునే పరిస్థితి



లేదని ప్రజలకు గమనించాలన్నారు. అరకు ఎమ్మెల్యే , మాజీ ఎంపీ మాధవి , మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి , జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర , మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ రైతు పరిస్థితి బాగోలేదని, రైతులు అనేక సమస్యలతో లబో దిబో మంటున్నారని, గిట్టుబాటు ధర లేక విలవిల్లాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు కంటతడి పెడుతున్నారని, యూరియా కోసం రైతులు క్యూ లైన్ లో పడిగాపులు పడాల్సిన దుస్థితి తీసుకువచ్చిందని అన్నారు. గత జగనన్న ప్రభుత్వంలో రైతుబరోసా కేంద్రాల ద్వారా వ్యవసాయ అసిస్టెంట్లను పెట్టి రైతుల వద్దకే సదుపాయాలు అందించే పరిస్థితి జగనన్న తీసుకొచ్చారని గుర్తు చేశారు.

# స్మార్ట్ మీటర్ల విధానాన్ని, ట్రూ ఆఫ్, సర్దుబాటు ఛార్జిలను రద్దు చేయాలి

## - సిపిఎం




చింతూరు, ఆగస్టు 5 : రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న విద్యుత్ వినియోగదారులపై ట్రూ ఆఫ్, ఇందన సర్దుబాటు చార్జీల పేరుతో విద్యుత్ చార్జీల పెంచి భారాలు వేసే నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని, స్మార్ట్ మీటర్లు విధానాన్ని తీసుకువచ్చి విద్యుత్ వినియోగదారులకు నష్టం చేసే నిర్ణయాలను వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ చింతూరు కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ సబ్స్టేషన్లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ కరెంటు చార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చి టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిందని బిల్లులు పెరిగి జనం గగ్గోలు పెడుతుంటే



చార్జీలు పెంచలేదని, ఆ పాపం మాది కాదని రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకోవడం దుర్మార్గమన్నారు .సాంకేతికంగా వచ్చిన మార్పులతో కరెంటు చార్జీలు తగ్గించవచ్చు. ఒకనాడు రూ.12 ఉన్న సోలార్ విద్యుత్ నేడు 2 రూపాయలకే లభిస్తోంది. అయినా బిల్లులు పెంచుతూనే పోతున్నారు. కరెంటు బిల్లు చూస్తే వాస్తవాలు పూర్తిగా అర్థం కావు. ప్రతి నెలా వాడిన కరెంటుపై యూనిట్కు రూ.1.90 పైసల నుండి రూ.10 వరకు వసూలు చేస్తున్నారు. ఇది అసలు చార్జి. ఇక కొసరు చార్జీలు ఎన్నో. ఫిక్స్డ్ చార్జి, కస్టమర్ చార్జి వసూళ్లు సాగుతున్నాయి. సర్ చార్జీలు, పెనాల్టీలు వేస్తున్నారు. ట్రూ అప్, ఇంధన సర్దుబాటు చార్జి (ఎఫ్.పి.పి.సి.ఎ) లతో పెద్ద మోసం జరుగుతోంది. ఏ వస్తువుకైనా, ఏ సర్వీసుకైనా వాడుకున్న సంవత్సరం, ఐదేళ్ల తర్వాత మళ్లీ, మళ్లీ చార్జీలు వసూలు చేయటం విడ్డూరం.. 2014 నుండి 19 వరకు వాడుకున్న కరెంటుపై 36 నెలల నుండి రూ.3 వేల కోట్ల ట్రూఅప్ చార్జీలు వసూలు చేస్తూనే ఉన్నారు. 2022-23, 23-24 సంవత్సరంలో వాడుకున్న కరెంటుపై రూ.15,485 కోట్ల అదనంగా సర్దుబాటు చార్జీలను కూటమి ప్రభుత్వ హయాంలో మోపారు. ప్రతి నెల, గత నెలలో వాడుకున్న కరెంటుపై సర్దుబాటు చార్జీలు వసూలు చేసుకోవచ్చని మోడీ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దీని అవకాశంగా తీసుకొని వైసిపి పాలనలో ప్రతి నెలా 40 పైసలు అదనంగా సర్దుబాటు చార్జీల బాదుడు ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం వాటిని రద్దు చేయకపోగా కొనసాగిస్తున్నది. ఈ సంవత్సరం లోనే రూ. 2787 కోట్ల చేశారు. ఇలా 4 రకాల సర్దుబాటు చార్జీల బాదుడు సాగుతోంది. ఖర్చులు పెరిగి లోటు వస్తే ప్రభుత్వం భరించాలి తప్ప, బిల్లు కట్టిన దానిపై మళ్లీ, మళ్లీ సర్దుబాటు చార్జీలు వేయటం అక్రమం. తక్షణమే ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అదాని ప్రీపెయిడ్ స్మార్ట్మీటర్లతో దోపిడీలో మరో నూతన అంకం ప్రారంభమయ్యింది. రాష్ట్రంలోని రెండు కోట్ల వినియోగదారులకు బాగున్న పాత మీటర్లు తొలగించి, అదాని స్మార్ట్మీటర్లు దశలవారీగా బిగిస్తున్నారు. ఇది మీటర్ మార్పు మాత్రమే కాదు. విధానం మార్పు. విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణకు ఇది తొలి మెట్టు. 10 సంవత్సరాల పాటు నిర్వహణ అదానికి అప్పగిస్తున్నారు. మీటర్ పెట్టడమంటే, రాబోయే కాలమంతా అదానీ ద్వారా విద్యుత్ సరఫరాకి అంగీకరించినట్లే. తొలి దశలో 41 లక్షల మీటర్లు పెడుతున్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల ప్రమాదం లేదని, ఉచితమని, కేంద్రం సహాయం చేస్తున్నదని, అన్ని ఇళ్లకు పెట్టబోమని, సమాచారం గంటగంటకి పంపుతామని, బిల్లులు ఎక్కువ రావని, పారదర్శకత ఉంటుందని అధికారులతో ప్రభుత్వం ప్రకటనలు చేపిస్తోంది. సెల్ఫోన్ తరహాలో ముందుగానే డబ్బు చెల్లించి రీఛార్జ్ చేయించుకోవాలి. సింగిల్ ఫేస్ మీటర్కు రూ.9 వేలు, త్రీ ఫేస్ మీటర్కు రూ.17 వేలు 93 వాయిదాలలో వినియోగదారులే చెల్లించాలి. గంటగంటకు రీడింగ్ తీస్తారు. పగలు ఒక రేటు, రాత్రి ఒక రేటు. చలికాలం ఒక రేటు, వేసవి కాలం ఒక రేటు చెల్లించాలి. ఇప్పటికే "టైం ఆఫ్ ది డే" విధానం ప్రకారం కొన్ని సంస్థలకు వేరువేరు రేట్లు వసూళ్లు ప్రారంభించారు. ఈ మీటర్ల వలన మన ఇల్లు, సంస్థ, కుటుంబం మొత్తంపై అదానీ సంస్థ డిజిటల్ నిఘా ఉంటుందని తెలిపారు. ముందు కార్యాలయాల వరకే అని నమ్మించారు. ఆ తర్వాత షాపులు, పరిశ్రమలకే పరిమితం అన్నారు. ఇప్పుడు కొన్ని ఇళ్ళకే అంటున్నారు. కానీ అమలులో వినియోగాదరులకు వ్యతిరేకంగా ఉన్నది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు చార్జీల విధానం రద్దు కావాలి. అదనపు వసూళ్ల ఆపివేయాలి. మిగులును వినియోగదారులకు బదలాయించాలి. చార్జీలు తగ్గించాలి. స్మార్ట్ మీటర్లు ఒప్పందాలు రద్దు చేయాలి. మీటర్ల బిగింపు ఆపాలి. పెట్టిన మీటర్లు తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కొన్న వినతి పత్రాన్ని విద్యుత్ సబ్స్టేషన్ వద్ద విద్యుత్ జెయియి కి అందించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సీసం సురేష్, మండల నాయకులు పొడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు, కారం నాగేష్, పాండ్రు నాగార్జున, పల్లపు పెద్ద రాములు, కారం సుందరయ్య, ధర్మల వీరభద్రం, ధర్మలా మల్లయ్య, పల్లపు రమేష్, భీరబోయిన దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లెం బాల్ రెడ్డి గారి ఆతిథ్యంలో బండారు దత్తాత్రేయ ఆత్మకథ ఆవిష్కరణ.





పెద్ద అంబర్పేట్: సీనియర్ బీజేపీ నాయకులు కల్లెం బాల్ రెడ్డి గారు హర్యానా మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారికి తన నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ గారి ఆత్మకథ "ప్రజల కథే నా ఆత్మకథ" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీకి చెందిన ప్రముఖులు సీనియర్ నాయకులు బి.ఎస్. పాపయ్య గౌడ్ , గంట ప్రభాకర్ రెడ్డి, పిల్లి శ్రీనివాస్ యాదవ్, షకీల్ మీర్జా, నూకల శంకర్ రెడ్డి ,ధనరాజ్ రెడ్డి చక్రాధ రెడ్డి పాల్గొన్నారు. బాట సింగారం బీజేపీ నాయకులు దారమోని గోవర్ధన్ గారు, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కల్లెం బాల్ రెడ్డి గారు బండారు దత్తాత్రేయ గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది.

## కుందనపల్లిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి మాజీ కౌన్సిలర్ వరగంటి వెంకటేష్ వినతి పత్రం.



.ప్రజల సౌకర్యం కోసం ఎల్లప్పుడూ కృషి చేసే మాజీ కౌన్సిలర్ వరగంటి వెంకటేష్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ 6వ వార్డ్ పరిధిలో విద్యుత్ సమస్యలపై మంగళవారం విద్యుత్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుందనపల్లి గ్రామంలో సుమారు 20కి పైగా ఇంటర్నల్ పోల్స్కి పాత వైర్లు తొలగించి కొత్త వైర్లు వేయాలని, రామలింగేశ్వర కాలనీలో 15, కుందనపల్లిలో 10 కొత్త పోల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా గౌరీ ప్రియా, అనిషా ఎంక్లేవ్ కాలనీలలో తరచుగా తలెత్తుతున్న లో వోల్టేజ్ సమస్యల వల్ల టీవీలు, ఫ్యాన్లు, ఫ్రిడ్జిలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా ఈ రెండు కాలనీలకు కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని వరగంటి వెంకటేష్ అధికారులు కోరారు. విద్యుత్ సమస్యలతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున, విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు,




.ఐటీఐ హబ్ల ఏర్పాటుపై కేంద్ర మంత్రి జయంత్ చౌదరిని కలిసిన మంత్రి డా. వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీ గడ్డంతెలంగాణ కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి గారు మరియు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారు, నేడు న్యూఢిల్లీలో లిలికేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరి గారిని కలిసి రాష్ట్రానికి అవసరమైన శిక్షణ మరియు ఉపాధి అవకాశాలపై విజ్ఞప్తి చేశారు.తెలంగాణలోని



వెనుకబడిన ప్రాంతాల్లో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, అలాగే మూడు కొత్త ఐటీఐ హబ్ల ఏర్పాటుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. యువతకి శిక్షణ ఇచ్చి, ఉపాధి అవకాశాలు పెంచేలా శిక్షణా వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని మంత్రి వివేక్ గారు వివరించారు. ఈ అభ్యర్థనపై కేంద్రమంత్రి జయంత్ చౌదరి గారు సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన సహకారం అందిస్తామన్నారు.

## ఉత్తరకాశీలో ఆకస్మిక వరదలు.. 10 మంది ఆర్మీ జవాన్లు గల్లంతు




ఉత్తరఖాండ్లోని ఉత్తరకాశీలో వచ్చిన ఆకస్మిక వరదల కారణంగా హర్సిల్ ఆర్మీ బేస్ క్యాంప్ కొట్టుకుపోయింది. దీంతో జేసీవో సహా 10 మంది ఆర్మీ జవాన్లు గల్లంతయ్యారు. ఇదిలా ఉంటే ఈ వరదల్లో మునిగి ఐదుగురు చనిపోయారు. దాదాపు 50 మంది పౌరులు గల్లంతయ్యారు.క్లౌడ్ బరస్ట్ కారణంగా ఉత్తర కాశీ జిల్లాలోని కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా మంగళవారం ఉదయం ఖీర్ గంగా నది ఒక్కసారిగా విరుచుకుపడి ఆకస్మిక వరదలు సంభవించాయి. వరద ప్రవాహం కారణంగా ధరాలీ గ్రామంలోని వందలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. హోటళ్లు, దుకాణాలు నదిలో కొట్టుకుపోయాయి. 60 మందికి పైగా వరదల్లో కొట్టుకుపోయారనే సమాచారం అందుకున్న ఆర్మీ, ఐటీబీపీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి వరద ప్రభావ ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాయి. పలువురిని రక్షించాయి. కాగా, ఇప్పటివరకు ఐదుగురి మృతదేహాలను వెలికి తీసినట్లు అధికారులు తెలిపారు.ఇదిలా ఉంటే.. ఉత్తర కాశీలోని వరదలపై ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉత్తరకాశీలోని ధరాలీ గ్రామాన్ని వరదలు ముంచెత్తడం విచారకరం, బాధితులంతా క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. అలాగే ఉత్తరఖాండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామీకి ఫోన్ చేసిన ఆయన.. సహాయక చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

## నీ గురించి మా ఇంట్లో కుక్కలు కూడా మాట్లాడుకోవు..



గౌతు శిరీషపై మాజీ మంత్రి ఫైర్ పలాస టీడీపీ ఎమ్మెల్యే గౌతు శిరీషపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత సీదిరి అప్పలరాజు మండిపడ్డారు. గత కొద్దిరోజులుగా గౌతు శిరీష ఎమ్మెల్యే స్థాయిని మరిచి దిగజారి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ గురించి మా ఇంట్లో కుక్కలు కూడా మాట్లాడుకోవు.. గౌతు శిరీషపై మాజీ మంత్రి ఫైర్పలాస టీడీపీ ఎమ్మెల్యే గౌతు శిరీషపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత సీదిరి అప్పలరాజు మండిపడ్డారు. గత కొద్దిరోజులుగా గౌతు శిరీష ఎమ్మెల్యే స్థాయిని మరిచి దిగజారి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. కాశీబుగ్గలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. నీచ రాజకీయాలు చేస్తూ నీతులు చెబుతున్నారని మండిపడ్డారు.అభివృద్ధి గురించి మాట్లాడటం, తాత తండ్రుల గురించి చెప్పుకోవడం కాదని.. గతంలో నే మంత్రిగా చేసిన అభివృద్ధి ఏంటో.. 60 ఏండ్లలో మీ గౌతు కుటుంబం చేసిన అభివృద్ధి ఏంటో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని సీదిరి అప్పలరాజు అన్నారు. నీకు, నాకు అసలు పోలిక ఏంటి అని గౌతు శిరీషను సీదిరి అప్పలరాజు ప్రశ్నించారు. నీ గురించి మా ఇంట్లో కుక్కలు కూడా మాట్లాడుకోవని అన్నారు. నువ్వు ఎమ్మెల్యే కాబట్టి ప్రజలు మాట్లాడుతున్నారని విమర్శించారు. అది నీ స్థాయి.. నువ్వు నా గురించి మాట్లాడతావా అని మండిపడ్డారు. గౌతు శిరీష నోటికి అడ్డూ అదుపు లేకుండా పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోటికి వచ్చినట్లు అవినీతి ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఎమ్మెల్యేగా ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీదిరి అప్పలరాజు సూచించారు. తనను మాటిమాటికీ పశువని, భాషా సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. తాను ఆ స్థాయికి దిగజారి మాట్లాడలేనని వ్యాఖ్యానించారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వ్యవస్థలన్నీ పాడైపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పలాస నియోజకవర్గంలో అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపించారు

## మద్యం మత్తులో అన్నదమ్ముళ్ల మధ్య వాగ్వాదం..




ఆపై హత్య మద్యం మత్తులో ఇద్దరు అన్నదమ్ముళ్ల మధ్య జరిగిన గొడవ హత్యకు దారి తీసింది. ఈ ఘటన బోరబండ పరిధిలోని ఇంద్రానగర్‌లో మంగళవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది.మద్యం మత్తులో ఇద్దరు అన్నదమ్ముళ్ల మధ్య జరిగిన గొడవ హత్యకు దారి తీసింది. ఈ ఘటన బోరబండ పరిధిలోని ఇంద్రానగర్‌లో మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుం వివరాల్లోకి వెళ్తే.. ఇంద్రానగర్‌కు చెందిన కజిన్ బ్రదర్స్ బసవరాజ్(30), ప్రేమ్ రాజ్ ఇద్దరూ కలిసి సోమవారం పార్వతీ నగర్‌లో మద్యం సేవించారు. ఈ సమయంలో వీరిద్దరి మధ్య గొడవ జరిగింది. అనంతరం ఇద్దరూ ఇంటికి చేరుకుని నిద్ర పోయారు. అయితే మంగళవారం తెల్లవారుజామున ప్రేమ్‌రాజ్ నిద్రలో నుంచి మేల్కొన్నాడు. తనతో గొడవపడ్డ బసవరాజ్‌ను అంతమొందించాలని నిర్ణయించుకున్నాడు. ముందుగానే తెచ్చిపెట్టుకున్న బండ రాయితో బసవరాజ్ తలపై బలంగా మోదాడు. దీంతో తీవ్ర గాయాలతో బసవరాజ్ అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు బసవరాజ్‌ను ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై బోరబండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు


## తిరుమలలో చిరుత కలకలం..

### పిల్లి మీద దాడికి యత్నం



తిరుమలలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపుతోంది. ఈస్ట్ బాలాజీ నగర్ సమీపంలో ఉన్న బాల గంగమ్మ ఆలయం పరిసరాల్లో సోమవారం రాత్రి చిరుత సంచరించింది. తిరుమల : తిరుమలలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపుతోంది. ఈస్ట్ బాలాజీ నగర్ సమీపంలో ఉన్న బాల గంగమ్మ ఆలయం పరిసరాల్లో సోమవారం రాత్రి చిరుత సంచరించింది. అక్కడున్న ఓ పిల్లి మీద దాడి చేసేందుకు చిరుత యత్నించింది. ఈ దృశ్యాలన్నీ అక్కడున్న సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. చిరుత సంచారంపై ఆలయ సిబ్బంది అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీశాఖ అధికారులు ఆలయం వద్దకు చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించి భద్రతా చర్యలు చేపట్టారు. భక్తులను అప్రమత్తం చేశారు.

## బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న 'మహావతార్: నరసింహ



ఓటీటీలోకి ఎప్పుడంటే?ఈ మధ్యకాలంలో అన్ని వయసుల ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన చిత్రం 'మహావతార్: నరసింహ'. జులై 25న విడుదలైన ఈ యానిమేటెడ్ డివోషనల్ వండర్ అంచనాలకు మించి విజయం సాధిస్తూ థియేటర్లలో హవా చూపిస్తోంది. మొదటి రోజు నెమ్మదిగా మొదలైన ఈ ప్రయాణం ఇప్పుడు రూ.100 కోట్ల క్లబ్‌లో చేరి అందరి దృష్టిని ఆకర్షించింది ఈ మధ్యకాలంలో అన్ని వయసుల ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన చిత్రం 'మహావతార్: నరసింహ'. జులై 25న విడుదలైన ఈ యానిమేటెడ్ డివోషనల్ వండర్ అంచనాలకు మించి విజయం సాధిస్తూ థియేటర్లలో హవా చూపిస్తోంది. మొదటి రోజు నెమ్మదిగా మొదలైన ఈ ప్రయాణం ఇప్పుడు రూ.100 కోట్ల క్లబ్‌లో చేరి అందరి దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు అందరూ ఎదురుచూస్తున్న ప్రశ్న ఈ సినిమా ఎప్పుడు, ఏ ఓటీటీలో వస్తుంది అని? ఇప్పుడు పలు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ ఈ సినిమా డిజిటల్ రైట్స్ కోసం పోటీ పడుతున్నాయి. అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం, 'జియో హాట్‌స్టార్' ఈ సినిమా డిజిటల్ రైట్స్‌ను దక్కించుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని టాక్.నిర్మాణ సంస్థతో ఉన్న సంబంధాల కారణంగా ఈ డీల్ కుదిరే అవకాశాలు ఉన్నట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు డిజిటల్ హక్కులు దక్కించుకోవడానికి ఓటీటీ సంస్థలు భారీ మొత్తాలు ఆఫర్ చేస్తున్నట్లు సమాచారం. రూ.50 కోట్లకు పైగా ఓటీటీ డీల్ కుదిరే ఛాన్స్ ఉన్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. సినిమాను తెలుగు, హిందీతో పాటు ఇతర భాషల్లోనూ స్ట్రీమింగ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. సాధారణంగా ఏ సినిమా అయినా థియేటర్లలో విడుదలైన నాలుగు వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్‌కు వస్తుంది. అయితే 'మహావతార్: నరసింహ' ప్రస్తుతం ఫుల్ ఆక్యుపెన్సీతో థియేటర్లలో రన్ అవుతున్న నేపథ్యంలో , ఓటీటీ రిలీజ్ సెప్టెంబర్ చివర్లో లేదా అక్టోబర్ మొదట్లో ఉండొచ్చని మార్కెట్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే అధికారిక తేదీ ఇంకా ప్రకటించాల్సి ఉంది.ఇప్పటివరకు ఈ చిత్రం ఇండియా వ్యాప్తంగా రూ.105 కోట్లు వసూలు చేసింది. దీనితో పాటు, అత్యధిక వసూళ్లు సాధించిన యానిమేటెడ్ మూవీగా గుర్తింపు పొందింది. ఇటీవల విడుదల చేసిన సక్సెస్ ట్రైలర్‌కి కూడా అద్భుత స్పందన లభిస్తోంది. 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్'లో భాగంగా 'నరసింహ' తొలి చిత్రం కాగా, రెండవ మూవీగా 'మహావతార్: పరశురామ్' 2027లో విడుదల కానుందని డైరెక్టర్ అశ్వినీ కుమార్ తెలిపారు. విష్ణుమూర్తి 10 అవతారాలను ఆధారంగా చేసుకొని, ప్రతి రెండు సంవత్సరాలకు ఓ మూవీ చొప్పున 2037 వరకు ప్లాన్ చేసినట్టు హొంబలే ఫిల్మ్స్ ప్రకటించింది.ఇప్పటి వరకు మహావతార్ నరసింహ చిత్రం ఇప్పటివరకు రూ.105 కోట్లు వసూలు చేసిందని సమాచారం. ఈ చిత్రానికి దర్శకుడిగా అశ్వినీ కుమార్ వ్యవహరించగా, 'హొంబలే ఫిల్మ్స్' బ్యానర్‌పై నిర్మితమైంది. విడుదలకు ముందు పెద్దగా ఆసక్తి లేని ఈ చిత్రానికి, విడుదల తర్వాత మాత్రం అద్భుతమైన స్పందన వచ్చింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

## 308 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..!



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 81వేల పాయింట్లకు దిగువకు పడిపోయింది. ఆటో మినహా చాలారంగాల్లో అమ్మకాలు కనిపించాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,946.43 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 81వేల పాయింట్లకు దిగువకు పడిపోయింది. ఆటో మినహా చాలారంగాల్లో అమ్మకాలు కనిపించాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,946.43 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,010.49 గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,554.40 పాయింట్లకు పడిపోయింది. చివరకు 308.47 పాయింట్లు తగ్గి 80,710.25 వద్ద ముగిసింది. నిఫ్టీ 73.20 పాయింట్లు పతనమై.. 24,649.55 వద్ద స్థిరపడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వరుస ప్రకటనల నేపథ్యంలో సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.అయితే, ఆటో స్టాక్స్ మాత్రం కొంత వరకు నష్టాల నుంచి గట్టెక్కించాయి. ఆటో ఇండెక్స్ 0.4 శాతం పెరగ్గా.. బ్యాంక్, ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్, ఎఫ్ఎంసీజీ, ఫార్మా ఒక్కొక్కటి 0.5 శాతం తగ్గాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు స్వల్ప నష్టాలతో ముగిశాయి. నిఫ్టీలో ఇన్ఫోసిస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్ అత్యధికంగా నష్టపోయాయి. టైటాన్ కంపెనీ, మారుతి సుజుకి, ఎస్‌బీఐ లైఫ్, ట్రెంట్, ఇండస్ఇండ్ బ్యాంక్ లాభపడ్డాయి. రాజీవ్ ఆనంద్‌ను కొత్త సీఈవోగా నియమించడానికి ఆర్‌బీఐ ఆమోదం పొందడంతో ఇండస్ఇండ్ బ్యాంక్ షేర్లు పెరిగాయి. పేటీఎం షేర్లు 2శాతం క్షీణించాయి.

## ఉత్తరాఖండ్‌లో జలప్రళయం..

### గ్రామాన్ని ముంచెత్తిన వరద.. 60 మంది గల్లంతు..



రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. తాజాగా ఉత్తరకాశీ జిల్లాని వరద చుట్టుముట్టింది. ఉత్తరాఖండ్ రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. తాజాగా ఉత్తరకాశీ జిల్లాని వరద చుట్టుముట్టింది. క్లౌడ్‌బరస్ట్ కారణంగా కుండపోత వర్షం కురిసింది. ఈ వర్షానికి ఖీర్ గంగా నది ఒక్కసారిగా విరుచుకుపడింది. ఆకస్మిక వరదలు సంభవించాయి.పలు చోట్ల భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. వరద ప్రవాహం ధరాలీ గ్రామాన్ని ముంచెత్తడంతో వందలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఊహించని జలప్రళయంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు. ఈ విపత్తులో దాదాపు 60 మంది గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న ఆర్మీ, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాయి. గల్లంతైన వారి కోసం గాలింపు చేపడుతున్నారు. ఇందుకు సంబంధించిన భయానక దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

## బీఎస్ఎఫ్‌లో 3588 కానిస్టేబుల్ ట్రేడ్స్‌మన్ పోస్టులు..




25 వరకు దరఖాస్తులు సరిహద్దు భద్రతా దళం వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న కానిస్టేబుల్ ట్రేడ్స్‌మెన్ పోస్టుల భర్తీకిదరఖాస్తులు ఆహ్వానిస్తున్నది. మొత్తం 3588 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో పురుషులకు 3406 పోస్టులు, మహిళలకు 182 పోస్టులు కేటాయించింది. సరిహద్దు భద్రతా దళం వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న కానిస్టేబుల్ ట్రేడ్స్‌మెన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నది. మొత్తం 3588 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో పురుషులకు 3406 పోస్టులు, మహిళలకు 182 పోస్టులు కేటాయించింది. అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఆగస్టు 25 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఒకవేళ అప్లికేషన్‌లో ఏవైనా తప్పులు చేసి ఉంటే ఆగస్టు 24 నుంచి 26 వరకు సవరణలు చేసుకోవచ్చు. అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణులై సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ చేసి ఉండాలి. ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్ ఫిజికల్ ఎఫిసియెన్సీ టెస్ట్, రాత పరీక్ష ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

### ట్రేడ్‌ల వారీగా..

మొత్తం 3588 పోస్టులను భర్తీ చేస్తుండగా, ఇందులో పురుషులకు 3406 పోస్టులు (కోబ్లర్-65, టైలర్ 18, కార్పెంటర్ 38, ప్లంబర్ 10, పెయింటర్ 05, ఎలక్ట్రిషన్ 04, కుక్ 1462, పంప్ ఆపరేటర్ 01, అప్‌హోల్‌స్టర్ 1, ఖోజి 03, వాటర్ క్యారియర్ 699, వాషర్ మ్యాన్ 320, బార్బర్ 115, స్వీపర్ 652, వెయిటర్ 13), మహిళలకు 182 పోస్టులు(కోబ్లర్ 2, టైలర్ 1, కార్పెంటర్ 1, కుక్ 82, వాటర్ క్యారియర్ 38, వాషర్ మెన్ 17, బార్బర్ 06, స్వీపర్ 35) చొప్పున ఉన్నాయి.

### అర్హతలు..

కనీసం 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కుక్, వాటర్ క్యారియర్, వేటర్ వంటి ట్రేడ్స్ కోసం ఫుడ్ ప్రొడక్షన్ లేదా కిచెన్ కోర్సు (ఎన్ఎస్‌డీసీ లేదా గుర్తింపు పొందిన సంస్థ నుంచి) చేసి ఉండాలి. కార్పెంటర్, పెయింటర్, ఎలక్ట్రిషియన్ వంటి పోస్టులకు 2 సంవత్సరాల ఐటీఐ లేదా 1 సంవత్సరం కోర్సు ం 1 సంవత్సరం అనుభవం అవసరం. వడ్రంగి, టైలర్, వాషర్‌మన్, బార్బర్ వంటి ట్రేడ్స్‌కి సంబంధిత నైపుణ్యం ఉండాలి. ట్రేడ్ టెస్ట్ ఉత్తీర్ణత తప్పనిసరి. వయస్సు 18 నుంచి 25 ఏండ్ల మధ్య ఉండాలి. అయితే ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, ఓబీసీలకు 3 సంవత్సరాలు వయో సడలింపు ఉంటుంది.

### ఎంపిక విధానం..

నాలుగు దశల్లో ఎంపిక విధానం ఉంటుంది. ఇందులో మొదటగా శారీరక ప్రమాణాల పరీక్ష , శారీరక సామర్థ్య పరీక్ష జరుగుతుంది. కొన్నిసార్లు ట్రేడ్ టెస్ట్ కూడా ఈ దశలో నిర్వహిస్తారు. తరువాత దశగా ఆబ్జెక్టివ్ రాత పరీక్ష నిర్వహిస్తారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైనవారిని డాక్యుమెంట్ వెరిఫికేషన్, అవసరమైతే ట్రేడ్ టెస్ట్‌కు పిలుస్తారు. చివరి దశగా పూర్తి శరీర పరీక్ష (మెడికల్ ఎగ్జామినేషన్) జరుగుతుంది. పీఎస్‌టీలో పురుషుల కోసం ఎత్తు, ఛాతీ ప్రమాణాలు ఉండేలా చూసుకుంటారు. మహిళలకు కేవలం ఎత్తు ప్రమాణాలనే పరిగణనలోకి తీసుకుంటారు.

### దరఖాస్తు ఫీజు..

జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకూ రూ.150 ం 18 శాతం జీఎస్టీ, ఎస్సీ, ఎస్టీ, మహిళలు, బీఎస్ఎఫ్ సిబ్బంది, ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. ఫీజును యూపీఐ, నెట్ బ్యాంకింగ్ ద్వారా చేయవచ్చు

## అతను లేకపోవడం వల్లే ఓవల్ టెస్టులో భారత్‌పై ఇంగ్లండ్ ఓడిపోయింది



మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అందుబాటులో లేకపోవడం వల్లే భారత్‌తో ఓవల్ టెస్టులో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు ఓడిపోయిందని మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ అభిప్రాయపడ్డాడు. ఆఖరి టెస్టు చివరి రోజున ఇంగ్లండ్ జట్టు తొందరపాటును ప్రదర్శించిందని పేర్కొన్నాడు. రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అందుబాటులో లేకపోవడం వల్లే భారత్‌తో ఓవల్ టెస్టులో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు ఓడిపోయిందని మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ అభిప్రాయపడ్డాడు. ఆఖరి టెస్టు చివరి రోజున ఇంగ్లండ్ జట్టు తొందరపాటును ప్రదర్శించిందని పేర్కొన్నాడు. మ్యాచ్‌ను గెలిచేందుకు కేవలం 35 పరుగులు మాత్రమే అవసరమని.. చేతిలో ఇంకా నాలుగు వికెట్లు మిగిలే ఉన్నాయని మాజీ కెప్టెన్ తెలిపాడు. భారత్ అద్భుతంగా రాణించి ఆరు పరుగుల తేడాతో గెలిచి సిరీస్‌ను 2-2 తేడాతో సమం చేసిందని చెప్పాడు. బెన్ స్టోక్స్ జట్టులో ఉండి ఉంటే.. ఇంగ్లండ్ ఈ టెస్టులో గెలిచి ఉండేదని.. ఆల్‌రౌండర్ జట్టులో కీలకపాత్ర పోషిస్తున్నాడని చెప్పాడు. జట్టును మానసికంగా బలంగా ఉండేలా చూస్తాడని చెప్పాడు.ఐదోరోజు ఉదయం తొందరపాటును ప్రదర్శించిందని.. జట్టు గెలిచేందుకు మంచి భాగస్వామ్యాలను అవసరమని.. దూకుడుగా ఆడే విధానంలో తొందరపాటును ప్రదర్శిస్తారని పేర్కొన్నాడు. హ్యారీ బ్రూక్ అవుట్ కావడంతోనే ఇంగ్లండ్ ఇన్నింగ్స్ కుప్పకూలడం మొదలైందని తెలిపాడు. రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ భుజం గాయం కారణంగా చివరి టెస్టుకు దూరమైన విషయం తెలిసిందే. ఫాస్ట్ బౌలర్లు జోఫ్రా ఆర్చర్, బ్రైడాన్ కార్స్‌కు విశ్రాంతి ఇచ్చిన విషయం తెలిసిందే.ఈ ఏడాది నవంబర్‌లో ఆస్ట్రేలియా వేదికగా జరిగే యాషెస్ సిరీస్‌కు భారత్‌తో జరిగే ఉత్కంఠభరితమైన సిరీస్ ఇంగ్లండ్‌కు మంచి సన్నాహకమని వాన్ తెలిపాడు. ఇంగ్లండ్ ఐదు గొప్ప మ్యాచులను ఆడిందని చెప్పాడు. ఓవల్ టెస్టులో ఇంగ్లండ్‌కు కేవలం పదిమంది ఆటగాళ్లు మాత్రమే ఉన్నారని.. ఓ బౌలర్ ముందుగానే మ్యాచ్‌కు దూరమయ్యాడని, బెన్ స్టోక్స్ కూడా అందుబాటులో లేకుండా పోయాడని చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియా పర్యటనకు ఆటగాళ్లు అందరూ సంసిద్ధంగా ఉన్నారని తాను భావిస్తున్నానని.. ఆసిస్ పర్యటనకు ముందు బౌలింగ్ లైనప్‌ను సరిదిద్దుకోవాలని.. బెన్ స్టోక్స్ ఫిట్‌గా ఉండాలని.. అతను ఉంటే ఇంగ్లండ్ ఓ జట్టునైనా ఓడించగలదని.. లేకపోతే ఎవరైనా జట్టును ఓడించవచ్చని మాజీ కెప్టెన్ వ్యాఖ్యానించాడు.

## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు ప్రారంభం



తిరుమలలోని శ్రీవారి ఆలయంలో మంగళవారం పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి.తిరుమల : తిరుమలలోని శ్రీవారి ఆలయంలో మంగళవారం పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.ఆగస్టు 5 నుంచి 9వ తేదీ వరకు జరిగే పవిత్రోత్సవాల తొలిరోజు పవిత్రాల ప్రతిష్టను నిర్వహించారు. ఆగస్టు 6న పవిత్ర సమర్పణ, ఆగస్టు 7న పూర్ణాహుతి ఉంటుందన్నారు. 5న అష్టదళ పాద పద్మారాధన సేవ, ఆగస్టు 7న తిరుప్పావడ సేవతో పాటు ఆగస్టు 5 నుంచి 7వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను రద్దు చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి పాల్గొన్నారు.

### 20 కంపార్ట్‌మెంట్లలో భక్తులు..

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 20 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం అవుతుందని ఆలయ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 69,928 మంది భక్తులు దర్శించుకోగా 29,297 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 4.21 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

## చైనాలో చికున్‌గునియా వైరస్..

### ఏడు వేల కేసులు నమోదు



చైనాలో చికున్‌గునియా వైరస్ కేసులు నమోదు అవుతున్నాయి. గువాంగ్‌డాంగ్ ప్రావిన్సులో జూలై నుంచి సుమారు ఏడువేల కేసులు రికార్డు అయ్యాయి. దీంతో చైనీస్ అధికారులు.. కోవిడ్19 మహమ్మారి తరహాలో ఏర్పాట్లు చేస్తున్నారు.బీజింగ్: చైనాలో చికున్‌గునియా వైరస్ కేసులు నమోదు అవుతున్నాయి. గువాంగ్‌డాంగ్ ప్రావిన్సులో జూలై నుంచి సుమారు ఏడువేల కేసులు రికార్డు అయ్యాయి. దీంతో చైనీస్ అధికారులు.. కోవిడ్19 మహమ్మారి తరహాలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఫోషన్ సిటీలో అధిక సంఖ్యలో చికున్‌గునియా పేషెంట్లు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆ రోగుల బెడ్లకు దోమతెరలను ఏర్పాటు చేశారు. పరీక్షలో నెగటివ్ వచ్చిన తర్వాత వాళ్లను డిశ్చార్జ్ చేయనున్నారు. లేదంటే కనీసం వారం రోజుల పాటు ఆస్పత్రిలో స్టే చేయాల్సి ఉంటుంది.ఇన్‌ఫెక్షన్ సోకిన దోమ కాటు వల్ల చికున్‌గునియా వైరస్ వ్యాపిస్తుంది. ఈ వైరస్ వల్ల జ్వరం, తీవ్ర నొప్పులు వస్తాయి. కొన్ని సందర్భాల్లో ఆ నొప్పులు ఏళ్ల పాటు ఉంటాయి. నిజానికి చైనాలో చికున్‌గునియా కేసులు తక్కువే, కానీ దక్షిణాసియాతో పాటు ఆఫ్రికా దేశాల్లో చికున్‌గునియా కేసులు ఎక్కువ. తాజాగా ఫోషన్ సిటీతో పాటు మరో 12 సిటీల్లో ఇన్‌ఫెక్షన్లు నమోదు అయ్యాయి. ఫోషన్ వెళ్లివచ్చిన హాంగ్‌కాంగ్ పిల్లోడికి వైరస్ సోకినట్లు ఆ దేశం చెప్పింది.చికున్‌గునియా కేసుల్లో 95 శాతం రోగులకు స్వల్ప స్థాయి లక్షణాలు నమోదు అయ్యాయి. వారం రోజుల్లో వాళ్లు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. చైనాలో చికున్‌గునియా కేసులు వ్యాప్తి కావడంతో.. అమెరికా తమ ప్రయాణికులకు హెచ్చరిక జారీ చేసింది. చైనా టూరులో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. జ్వరం, కీళ్ల నొప్పులు, ర్యాషెస్ వచ్చిన వాళ్లు తక్షణమే ఆస్పత్రికి వెళ్లాలని అధికారులు పేర్కొన్నారు